WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
మంగళవారం, 01 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 91
పేజీలు: 08 | వెల: రూ.2:00




## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

నేటి నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

హైదరాబాద్, మార్చి31(సాక్ష్యం): హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు

మిగతా 2 లో..



## మూడోసారి అధ్యక్షుడినయ్యేయే ఛాన్స్

జోక్ కాదు.. నిజమే చెబుతున్నాను
అమెరికా అధ్యక్షుడు ట్రంపం సంచలన వ్యాఖ్య

వాషింగ్టన్,మార్చి31(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నారు. తాను

మిగతా 2 లో..



# రాష్ట్రానికి వాన్ గార్డ్ జీసీసీ

హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం

సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని

మిగతా 2 లో..

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు

# పొడిగింపు

5నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన

అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు.

మిగతా 2 లో..



## అవి పక్కాగా ప్రభుత్వ భూములే

ఆ భూములతో హెచ్‌సీయూకు సంబంధం లేదు

తేల్చిచెప్పిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న 4 వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు-సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా

మిగతా 3 లో..



# భూములపై రణం

## వర్సిటీ భూముల అమ్మకంపై విద్యార్థుల ఆందోళన

హెచ్‌సీయూ వర్సిటీ వద్ద భారీ బందోబస్తు

స్టూడెంట్స్‌పై పోలీసుల లాఠీచార్జ్

- హెచ్‌సియూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు
- హెచ్‌సీయూ రిజిస్ట్రార్ కీలక ప్రకటన
- భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?
- హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా?
- బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం
- హెచ్‌సియూ భూములు వేలం తగదు
- పర్యావరణహితం కోసం వాటిని కాపాడాలి
- ప్రభుత్వానికి ఎక్స్ వేదికగా కిషన్‌రెడ్డి సూచన
- మొండిగా వెళితే అడ్డుకుంటామన్న ఈటల

హైదరాబాద్, మార్చి31(సాక్ష్యం): విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద సెక్యూరిటీ పెంచారు. యూనివర్శిటీ లోపల బయట భారీగా పోలీసుల మోహరించారు. వర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలను బుల్డోజర్ లతో చదును చేసేందుకు యత్నించడంతో విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీ సిబ్బంది భగ్గుమన్నాయి. యూనివర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ స్టూడెంట్స్ గళమెత్తారు. దీంతో నిన్న రాత్రి యూనివర్శిటీ పరిసరాలు రణ రంగంగా మారాయి. రాత్రి యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను,

మిగతా 3 లో..



## హెచ్‌సీయూ భూముల అమ్మకం దుర్మార్గం

- కోర్టు తీర్పురాగానే అమ్మకానికి సిద్ధం
- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు.



మిగతా 3 లో..

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం

విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం

మిగతా 2 లో..



## 2న ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా

- 42శాతం రిజరర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ధర్నా కోసం ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

హైదరాబాద్,మార్చి31(సాక్ష్యం): తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,




మిగతా 2 లో..



## భక్తి ప్రపత్తులతో రంజాన్ వేడుకలు

వరంగల్, మార్చి31(సాక్ష్యం): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదులను ప్రార్ధనల కోసం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల్లో గల ఈద్గాల వద్ద ప్రార్థనల కోసం చేసిన ఏర్పాట్లను పోలీసులు, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు. ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని నాయకులు, అధికారులు కోరారు. అలాగే ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో వరంగల్ ఈద్గాలు మసీదులో రంజాన్ సందడి నెలకొంది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లోనూ మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి.

## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

ఆదేశాలు జారీచేసిన డీజీపీ జితేందర్

హైదరాబాద్, మార్చి31(సాక్ష్యం): కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో

మిగతా 2 లో..

# సంపాదకీయం

## చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

## రాష్ట్రానికి వాన్ గార్డ్ జీసీసీ

మొదటిపేజీ తరువాయి..

అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను



ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.



## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు

# పొడిగింపు



మొదటిపేజీ తరువాయి..

నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

కాకినాడ,మార్చి31(సాక్ష్యం): కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యంవెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.. గత ప్రభుత్వాలు ఇటు-వంటి ప్రయత్నాలు చేయలేదు.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు పై చర్చిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు ..



## 2న ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా

మొదటిపేజీ తరువాయి..

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు.తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది. బీసీ సంక్షేమ సంఘాలతో కలిసి మహాధర్నా చేపట్టి, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేసింది.

## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.

## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

మొదటిపేజీ తరువాయి..

సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో




ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్‌చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.

## మూడోసారి అధ్యక్షుడినయ్యేయే ఛాన్స్

మొదటిపేజీ తరువాయి..

మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటు-న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్



పేర్కొన్నారు.

నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు- రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు-వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు-) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.

## ఛత్తీస్‌గాడ్‌లో మరోమారు కాల్పులు

### ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం



రాయ్‌పూర్,మార్చి 31(సాక్ష్యం): సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం

మొదటిపేజీ తరువాయి..

అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఈఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్‌ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు- కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు- కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థం



30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు- కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి హెచ్‌సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థం ఉన్న కార్పొరేట్ బాక్స్‌ను హెచ్‌సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థం 30కి తగ్గిందని చెప్పి, అదనంగా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్‌సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్‌సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్‌సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్‌సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్‌సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో చర్చించి మరొక హోమ్ గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై హెచ్‌సీఏ వెంటనే స్పందించింది. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం అధికారిక ఇమెయిల్ ద్వారా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హెచ్‌సీఏ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఈ రకమైన ప్రచారం చేస్తున్నారని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో ప్రచారమ వుతున్న వార్తల్లో వాస్తవం లేదని అధికారులు అంటున్నారు. ఒకవేళ నిజంగానే ఈమెయిల్స్ వచ్చుంటే.. ఆ సమాచారం హెచ్‌సీఏ లేదా ఎస్‌ఆర్‌హెచ్ అధికారిక ఈమెయిల్స్ నుంచి కాకుండా గుర్తు తెలియని ఈమెయిల్స్ నుంచి లీక్ చేయడం వెనుకున్న కుట్ర ఏంటి?. హెచ్‌సీఏ-ఎస్‌ఆర్‌హెచ్ ప్రతిష్టను తీసేందుకు కొందరు పనిగట్టు-కొని చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ -మెయిల్స్ నకిలీవా, నిజమైనవా? తెలుసుకోవడానికి ఎస్‌ఆర్‌హెచ్ నుంచి కూడా మీడియా స్పష్టమైన వివరణ తీసుకోవాలని హెచ్‌సీఏ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

# ఈనెల 14న పబ్లిక్ హాలిడే

హైదరాబాద్, మార్చి31(సాక్ష్యం): డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రదాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. కాగా అంబేద్కర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఇటీవల తీవ్ర ఘర్షణ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవు దినంగా పాటించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కాగా డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించారు. నవ భారతాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దళిత ప్రజల మనుగడ కోసం ఆయన ఏకంగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశ చరిత్రలో నూతన శకం రూపొందించారు.

## త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్


**నాయకత్వ మార్పు తప్పదు**

**ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే**

**శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు**

**మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై విమర్శ**

ముంబై,మార్చి31(సాక్ష్యం): జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో



తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పూర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బిజెపితో సంజయ్ రౌత్‌కు ముందునుంచి పొసగడం లేదు. ఇదికూఆ గమనించాల్సి ఉంది.

## అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధర

**తులం దర లక్షకు చేరుకుంటుందని అంచనా**

న్యూఢిల్లీ,మార్చి31(సాక్ష్యం): బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు-బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రి-టైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టు-బడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గ చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.





# భూములపై రణం

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థి నేతలను రాత్రి 10 తర్వాత విడుదల చేశారు. సోమవారం కూడా ఆందోళనలు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు అలెర్ట్ అయ్యారు. హెచ్‌సీయూ వద్ద పోలీసులు భద్రతను కొనసాగిస్తున్నారు. యూనివర్సిటీకి సంబంధించిన ప్రధాన ద్వారంతో పాటు సెంట్రల్ యూనివర్సిటీ లోపల కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలం వేసే ప్రయత్నం చేస్తోందంటూ వర్సిటీకి చెందిన విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గత రాత్రి విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి.. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. నిన్నంతా వర్సిటీ లోపల, బయట రణరంగంగా మారింది. ఈ క్రమంలో సోమవారం కూడా ఉద్రిక్తతలు కొనసాగుతాయని భావించిన పోలీసులు.. ముందస్తు చర్యల్లో భాగంగా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. వర్సిటీ లోపలకు వెళ్లే వారి వివరాలను అడిగి తెలుసుకుని.. యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు, సిబ్బందిని మాత్రమే లోపలకు పంపిస్తున్నారు. గచ్చిబౌలి భూములపై హెచ్‌సీయూ రిజిస్ట్రార్ సోమవారం కీలక ప్రకటన చేశారు. యూనివర్సిటీ- భూమిని అన్యాక్రాంతం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పర్యావరణం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూమిని బదిలీ చేయాలి అంటే విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. 2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ భూమి ఎలా ఉందని ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని తేల్చిచెప్పారు. హద్దులు అంగీకరించినట్లు టీ-జీఐఐసీ చేసిన ప్రకటనను ఖండించారు. ఇప్పటి వరకూ భూమి సరిహద్దులు గుర్తించలేదని అన్నారు. ఈ విషయంపై హెచ్‌సీయూకు సమాచారం ఇవ్వలేదని రిజిస్ట్రార్ తెలిపారు. భూమిని కేటాయించడంతో పాటు- పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి కూడా ప్రభుత్వాన్నికోరతామని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ తెలిపారు. ఇటీ-వల పత్రికల్లో వచ్చిన టీ-జీఐఐసీ ప్రకటనను కూడా ఖండించారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములును అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

భూములు వేలం వేయాలనన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తప్పు పట్టారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఇతోధికంగా తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు- పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ తరహా చర్యలను తెలంగాణలో కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలోని వందలాది ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం వేలం వేయడం ద్వారా ఆ ప్రాంతంలోని గొప్ప వృక్షజాలంతోపాటు- జంతుజాలాన్ని నిర్లక్ష్యంగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన జాతీయ పక్షులు - నెమళ్ళు అర్ధరాత్రి ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నప్పుడు వాటి కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్‌సియు వంటి ప్రఖ్యాత సంస్థలను ఆక్రమించుకుంటూనే..విద్యార్థుల గొంతులను దారుణంగా నొక్కేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి నాలుగు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఈ భూమల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఇ

దిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్‌సియూ భూములు అమ్మి అప్పులు కట్టాలనే నీచమైన ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిన ప్రముఖ విశ్వవిద్యాలయంలో రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్శిటీ- భూముల వేలాన్ని విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళుతోందని అన్నారు. హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చిందని అన్నారు. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతుందని అన్నారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో ప్రతి నిర్ణయం ప్రజాకటకం, ప్రజా వ్యతిరేకమైనదేనని తెలిపారు. విద్యార్థుల మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వారికి సంఘీభావం తెలుపుతున్నామని, అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఈటల హెచ్చరించారు. ఇకనైనా విశ్వవిద్యాలయం భూములు అమ్మకూడదని ఆయన డిమాండ్ చేశారు.

## హెచ్‌సీయూ భూముల అమ్మకం దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.



## అవి పక్కాగా ప్రభుత్వ భూములే

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి



కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభం

నర్సంపేట ,మార్చి 31 ( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్



సత్యశారద ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడం వలనకేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అరులైన నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ,ఆర్డీవో ఉమారాణి ,నర్సంపేట తహసిల్దార్ రాజేష్ , మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాల ను సందర్శించిన కలెక్టర్

నర్సంపేట మార్చి 31 ( సాక్ష్యం న్యూస్ ) : నర్సంపేటలోని ద్వారకాపేటలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల



(బాలికలు) ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం సందర్శించారు. ఈ సందర్శనలో పదవతరగతి విద్యార్థుల తో ఇట్రాక్ట్ అయ్యారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి పాస్ అవ్వాలని సూచించారు. పదవతరగతి పాస్ అయ్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపైన విద్యార్థులతో సంభాషించారు. 10వ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థినులకు బంగారు భవిష్యత్ కి టర్నింగ్ పాయింట్ అని తెలిపారు. అనంతరం కిచెన్ , స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ ,కిచెన్ ను అస్తవ్యస్తంగా అపరి శుభ్రంగా ఉ ఒడటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉ ఒడేలా చూడాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్ తదితరులు వారి వెంట తదితరులు ఉన్నారు.

## గ్రూప్-1కు ఎంపికైన తోట సోని

### మల్టీ జోన్ లో 93, రాష్ట్రస్థాయిలో 203వ ర్యాంకు సోనికి పలువురి అభినందనలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్) :



హన్మకొండ టైలర్స్ స్ట్రీట్ కు చెందిన తోట దామోదర్ %-% జ్యోతి కుమార్తె తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్-1 జనరల్ ర్యాంకుల జాబితాలో తోట సోనికి రాష్ట్రస్థాయిలో 203వ ర్యాంకు, మల్టీ జోన్ స్థాయిలో 93వ ర్యాంకు వచ్చింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రతిష్టాత్మకమైన ఢిల్లీలోని జేఎన్ యూలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ లో పీజీ పూర్తి చేసింది. అప్పటి నుంచి సివిల్స్ ప్రిపరేషన్ లో ఉంటూ తెలంగాణలో టీజీపీఎస్సీ గ్రూప్స్ కు కూడా ప్రిపేర్ అయ్యింది. ఈ క్రమంలో గ్రూప్-4లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎంజేపీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులను నిర్వహిస్తోంది. అలాగే ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 లో కూడా జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు, గ్రూప్-3లో ఉద్యోగ అర్హత సాధించింది. జిల్లాలోని నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన టైలర్స్ స్ట్రీట్ లో చిన్న బియ్యం వ్యాపారం షాపు నిర్వహిస్తున్న తోట దామోదర్, జ్యోతి కూతురుగా మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికై జిల్లాలో ఉత్తమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు సాధించిన తోట సోనిని పలువురు అభినందించారు. భవిష్యతులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి 5 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎంపీ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రెడ్డి కాలనీకి చెందిన ఎండీ నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎం ఎన్ జే క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స



నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ , కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎల్ ఓసి అనుమతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎంపీ డా.కడియం కావ్యకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలోను బాలుడి పరిస్థితిని చూసి చలించిన ఎంపీ డా.కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

# షీ టీమ్స్‌పై అవగాహన కార్యక్రమం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా లోఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మూడు మరియు నాలుగుల








ఆధ్వర్యంలో కలభాగూర్, చింతలపల్లి అంగడిపేట్ ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలలో ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా నాలుగవ రోజు షీ టీమ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ అధ్యాపకులు అల్లం రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా జీవితాలను నాశనం చేసుకోరాదని తెలిపినారు. సమాజంలో మంచిని అభివృద్ధి చేయాలన్న సమాజముపై సరియైన అవగాహన పెంచుకోవాలన్నా అది ఎన్ఎస్ఎస్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపినారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు మంచి నడవడిక మంచి ప్రవర్తనను సరియైన జీవన విధానాన్ని నేర్పి విద్యార్థి మూర్తిమత్వ వికాసాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపినారు. మనకు మంచి చేయడం పట్ల సమాజం పట్ల ఆసక్తి ఉంటే ఏ శక్తి మనను ఆపదని అది మన జీవన గమ్యానికి తోడ్పడుతుందని సమాజంలో రెండు విషయాలు మాత్రమే వ్యక్తులను ఉన్నత స్థాయికి చేరుస్తాయని అవి చదువు సామాజిక సేవ మాత్రమేనని తెలిపినారు మనం కృషితో కష్టపడితే వచ్చే ఫలితం జీవితానికి సంతృప్తిని ఇస్తుందని మంచి సాంగత్యం వల్ల మనకు మంచి జరుగుతుందని తెలిపినారు. అనంతరం షీ టీం కు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ నర్సింలు మరియు రవి మాట్లాడుతూ బాలికలు స్త్రీలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చట్టబద్ధమైన చర్యలను తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వము షీ టీం ను ఏర్పాటు చేసిందని యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. యువత మత్తు పదార్థాలపై సైబర్ నేరాలపై, ఆన్లైన్ గేమ్స్ మరియు ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, లోన్ ఆప్స్ వల్ల ఇబ్బందులకు గురికారాదని ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 లేదా ఫ్రీ టోల్ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపినారు.అనంతరం మత్తు పదార్థాలకు సంబంధించిన పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. యువత మత్తు పదార్థాల వ్యసనాలకు లోను కారాదని అమూల్యమైన జీవితానికి అర్థం ఏర్పడేటట్లు ఉన్నతలమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్డాక్టర్ సదయకుమార్ షీ టీమ్ కు చెందిన సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంతా.. బీసీల పోరు గర్జన

### - ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఛలో ఢిల్లీ బీసీల పోరు గర్జన

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ, మార్చి 31 : దేశ వ్యాప్తంగ కులగణన చేపట్టాలని, మేమెంతో మాకంతా అంటూ తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను 42.72 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశాలలోనే ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ఛలో ఢిల్లీ బీసీల పోరు గర్జనకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరిచ్చే బిచ్చం కాదని ఇది బీసీల సామాజిక హక్కున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి పది సంవత్స రాలకు జరిగే జాతి గణనలో బిసి కులగణన కూడ చేపట్టాలన్నారు. ఈ సంవత్సరంలో ఎన్డీఏ ప్రభుత్వం జనగణన చేపట్ట నున్నందున ఇందులో బిసి కులాల గణన జరిపి తీరాల్సిందేనని కుల



గణన చేస్తామని బిజెపి పార్టీ పార్లమెంటు బయట, లోపల స్పష్టంగా హామి ఇచ్చింది కాని ఇచ్చిన హామిని విస్మరించి ఇప్పుడు బిసి కుల గణన చేస్తే దేశ సమగ్రత దెబ్బ తింటది అంటు కొత్త రాగం ఎత్తుకుందని విమర్శించారు. ఎస్సి, ఎస్టీలకు, మహిళలకు, వివిధ మతాల వారికి కుల గణన చేస్తే దేశ సమగ్రత దెబ్బ తినదా..? కేవలం బీసీలకు చేస్తేనే దెబ్బతింటుందా? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. బీసీల కులగణన చేయాలని పార్లమెంటు లో ప్రాతినిధ్యం ఉన్న ఎన్డీఏలో భాగస్వామ్యం ఉన్న పార్టీలతో సహా అందరు మద్దతు ఇచ్చారని, ఒక్క బిజెపి పార్టీ మాత్రమే బిసి కులగణనను వ్యతిరేకిస్తు ఏకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. బిసి కులాల లెక్కలు తేల్చి బీసీల వాట బీసీలకు ఇస్తే దేశం ఇంక పటిష్టంగా ఉంటుందని, 60 శాతం ఉన్న బీసీల అభివృద్ధి దేశాభివృద్ధిగా చూడాలని, బిసి రిజర్వేషన్ల పై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి అమ్మ పెట్టదు అడుక్కో నివ్వదు అన్నట్టు ఉన్నదన్నారు. కేంద్రం బీసీల లెక్కలు తీయదు, రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలపదు తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేసిన పోరాటం మూలంగ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేసిందన్నారు.
ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, బిసి సంక్షేమ సంఘం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జీ గంటి ఉపేందర్ యాదవ్, సట్ల వెంకట రమణ గౌడ్, ఓబీసీ జనగామ జిల్లా కార్యదర్శి ఈదుల ఉప్పలయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షుడు ఎదునూరి రవీందర్, మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ నాయకులు దేవులపల్లి నారాయణ, కర్రె రాజు, తాళ్లపల్లి శివ, జూపల్లి మల్లేశం, గుజ్జుల మధు, చిక్కుడు వెంకటేశం, ములుగూరి అశోక్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, వనమాల వెంకటేష్ గౌడ్, పి.జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండల మాకుల క్షేత్ర ఆలయ కార్య నిర్వహణ అధికారి మొండి వైఖరిని విడాలి: జాదవ్ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31 సాక్ష్యం న్యూస్ తెలంగాణ రాష్ట్రం లో ఎంతో మంది బంజారాలు బావ్ సింగ్ బావ పేరు మీద మహబూబాబాద్ జిల్లాడోర్నకల్ నియోజక వర్గ మరిపెడ మండల మరిపెడ రెవిన్యూ గ్రామ పరిధి లో ఉన్న మాకులా తండా లో ఉన్న మాకుల పుణ్య క్షేత్రానికి దర్శించుకుంటారు ఇది మా గిరిజన లంబాడీల యొక్క తర తరాల నుండి జరుగుతున్న ఆనవాయితీ. మా బంజారాల యొక్క సప్త భవాని మాత లో ఒక్కటి అయిన మ్యారమా యాడీ జగదంబ మాత ను కూడా ఈ రోజు మారేమ్మ గా మార్చాలి. అని విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న విధానమును లంబాడీలు గా మేము ఖండిస్తున్నాం ఇప్పుడు ఆలయ కార్య నిర్వహణ అధికారి మొండి వైఖరిని వీడాలి అని కోరుతున్నాము. లేని యెడల విగ్రహ




ప్రతిష్ఠాపన ను అడ్డుకుంటామని అని గిరిజన లంబాడీల తరుపున హెచ్చరిస్తున్నాము. అలాగే అందులో భాగంగానే మా యొక్క తండా లలో భావ్ సింగ్ అనే పేర్లు కనపడుతాయి, మాకుల క్షేత్రం లో ఉన్న ముల విరాట్ ను భావ్ సింగ్ బావ పేరు మీద దర్శించు కుంటున్నారు, కానీ కాల క్రమేణా ఆధిపత్య వర్గాల వారు దాని పేరు ను వేంకటేశ్వర స్వామి పేరు మీద మార్చి మమ్మల్ని మా యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నారు, ఇప్పటి కి అయిన చూడవచ్చు మాకుళ పుణ్య క్షేత్రం లో ముల విరాట్ కి వేంకటేశ్వర స్వామి రూపానికి ఎలాంటి సంబంధం లేదు అనే విషయాన్ని గ్రహించాలి అయిన కూడా భావ్ సింగ్ బావ ను రూపు మార్చి , భావ్ సింగ్ బావ పేరు ను కనుమరుగు చేసే చర్యను అడ్డుకోవాల్సిన బాధ్యత బంజారాల మీద ఉంది అని రమేష్ నాయక్ అన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, కొడకండ్ల మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. రంజాన్ అనేది శాంతికి, సహనానికి, సోదరభావానికి ప్రతీక. మతసౌహార్దం మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన విలువ. ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని, సమాజంలోని ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని మనసారా ప్రార్థిస్తున్నాను. నా నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి నేను ఎప్పుడూ అండగా ఉంటాను. ఆసురఖాన, ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు.

రంజాన్ పండుగను పురస్కరించుకుని కొడకండ్ల మండల కేంద్రంలో ఆసురఖాన అభివృద్ధికి రూ. 7 లక్షలు మరియు రామవరం గ్రామంలోని ఈద్గా అభివృద్ధికి రూ. 3 లక్షలు ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేయడం జరిగింది. ఈ పనుల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సమాజంలో అన్ని మతాల అభివృద్ధే నా లక్ష్యం. ముస్లిం సోదరులకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు నా వంతు కృషి చేస్తాను. చేయడం సంతోషంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాము. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మతపెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రంజాన్ పండుగ సందర్భంగా ఆసురఖాన, ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు

## పోలీసుల ఎన్ కౌంటర్ లో నెలకొరిగిన ఓరుగల్లు బిడ్డ

### దంతెవాడలో ఎన్ కౌంటర్ లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక మృతి కన్నీరుపెట్టిన కడవెండి గ్రామం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్):- చత్తీస్‌గఢ్‌లో మరోభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దంతేవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో తరుచూ మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురు కాల్పులు భారీగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం భద్రతాబలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు





తారసపడ్డారు. దీంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. మృతురాలి స్వస్థలం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుతం జనగామ జిల్లా మండలం దేవరుప్పులలోని కడ వెండి గ్రామం. రేణుక ఎల్ఎల్ బీ పూర్తి చేసింది. తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ అటు మహిళా సంఘంలో పనిచేస్తూ చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్లు తెలుస్తోంది. అనంతరం ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుంది. ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి ఎన్ కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరిని గా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ గా కొనసాగుతున్నట్లు సమాచారం. 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెళ్లిన రేణుక తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు. ఆమెకు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఒక సోదరుడు న్యాయవాదిగా పనిచేస్తూ మరొకరు ఢిల్లీలో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం. విప్లవాల ఖిల్లాగా పేరు గడించింది. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య

పాలకుర్తి, మార్చి 31(సాక్ష్యం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ముందుకు సాగుతున్నారు. మృతుడు గాదెపాక లచ్చయ్య కుటుంబానికి మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక లచ్చయ్య అనారోగ్యంతో ఈ నెల



21వ తేదీన మృతి చెందగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం లచ్చయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు రమేష్, సునీత, మల్లేష్, అంజమ్మ, శ్రీధర్, శ్రీకాంత్, రాజీవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం,కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అల్వాల్ కార్పొరేటర్

అల్వాల్ సర్కిల్ మార్చ్ 31 (సాక్ష్యం న్యూస్):



బొల్లారంలోని ఈద్గా దగ్గర జరిగిన రంజాన్ వేడుకల్లో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు డోలి రమేష్, శోభన్, దేవేందర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భాయ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభోత్సవం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ పట్టణంలోని స్వర్ణ కళామందిర్ రోడ్డు సోమవారం రోజున తుల్జా భవాని లేడీస్ ఎంపోరియం ప్రొప్రైటర్ సల్ల రమేష్ గారు ఆధ్వర్యంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు వంగ








భీమ్ రాజ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజుగారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో కీర్తిశేషులు తుల్జా బాయ్ గారు కరోనా కష్టకాలంలో బియ్యం కూరగాయలు ఆహారాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారని అదేవిధంగా వారి కుటుంబం సల్ల రమేష్ గారు అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి సల్ల మహేష్ ఈరోజు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ తల్లిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా సల్ల రాకేష్ గారిని అమ్మ ఫౌండేషన్ టీం సన్మానం చేశారు. ఈ సేవ కార్యక్రమంలో సల్ల రాకేష్ , అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మద్దెల కార్తీక్ ,లకన్ సింగ్, చాడ బబ్లు, ఆశిష్ కరుణ్, గుగ్గిళ్ళ శ్రీధర్, పులిగిల్ల శ్రీకాంత్, టిల్లు, గోపి, సాయి ,విక్కీ, బింగి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్..అలయ్ బలయ్

- ఘనంగా రంజాన్ వేడుకలు
- ఈద్గా, మజీద్ ల వద్ద ప్రార్థనలు
- భక్తి శ్రద్ధలతో అల్లాహ్ ను కొలిచిన ముస్లిం సోదరులు
- ముస్లింలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు

వేములవాడ, సాక్ష్యం: ముస్లింలు పవిత్రంగా భావించే ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక అయిన రంజాన్ పండుగ వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే పవిత్ర స్థానాలు ఆచరించి, కొత్తబట్టలు ధరించి, ఈద్గా, మజీదుల వద్దకు చేరుకున్నారు. భక్తి శ్రద్ధలతో సమాజ్ ఆచరిస్తూ అల్లాహ్ ను కొలిచారు. అనంతరం ఒకరికి ఒకరు అలయ్ బలయ్ లతో ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. రంజాన్ పండుగ వేళ మత సామరస్యం వెల్లివిరిసింది. ఈ



వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సెల్ఫీలతో రంజాన్ పండుగ శోభను తెచ్చారు. పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని రంజన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి, ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లింలకు సోదరులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని , ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ వైస్ చైర్మన్ బింగి మహేష్, మాజీమార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, సయ్యద్ బాషా, అబ్దుల్ రజాక్, మహమ్మద్ అన్వర్, సయ్యద్ రసూల్, మహ్మద్ రఫీ, సయ్యద్ అలీలు పాల్గొన్నారు.





# మతసామరస్యాలకు ప్రతీక రంజాన్

- మెదక్ పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే
- పవిత్ర ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం పూర్తిచేసుకోవడం విశేషం
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా ప్రతినిధి 31 మార్చి సాక్ష్యం మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకోని మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్ లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు పూలగుచ్చం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రంగా నలపై రోజుల పాటు ఉపవాస దీక్షలతో ఉంటూ రంజాన్ మాసం ను పూర్తిచేసుకోవడం విశేషం అని ఆయన అన్నారు. అనంతరం ముస్లీం మత పెద్దలకు, కార్యకర్తలకు, నాయకులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరునార్తి రమణ, బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర రాజలింగం, బట్టి జగపతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్,



మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, సమీ, లక్ష్మినారాయణ గౌడ్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, తాహేర్, అంజద్, మైసన్, రిజ్వాన్, బాని, డిజె రితీష్, మున్నా, శివరామక్రిష్ణ, శ్రీను లతో పాటు ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## సన్రైజ్ వాకర్స్ ఆధ్వర్యంలో బ్రహ్మండంగా ఉగాది సంబరాలు

మెదక్ జిల్లా ప్రతినిధి 31 మార్చ్ సాక్ష్యం సన్రైజ్ వాకర్స్ మెదక్ ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర లిఉగాది సంబరాలు మెదక్




ఆర్డిఓ కార్యాలయములో బ్రహ్మండంగా జరిగినవి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమాదేవి రెవెన్యూ డివిజనల్ అధికారి మెదక్ విచ్చేసి సన్రైజ్ వాకర్స్ ఉద్దేశించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి, సన్రైజ్ వాకర్స్ మిత్రులకు స్వయానా సోదరిగా ప్రతి ఒక్కరికి పచ్చడి భక్షాలు పండ్లు పంపిణీ చేసి వాకర్స్ ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సరముగా మెదక్ ప్రజలకు అన్ని రంగాలలో లాభాలు జరిగి ఆరోగ్యవంతంగా ఉండాలని మరియు ఒక వ్యక్తిగా, అధికారిగా నా పరిధిలో ఎలాంటి అంశాలు ఉన్నా చట్ట ప్రకారము మరియు మానవత దృక్పథంతో సహాయం చేస్తానని మరియు బాల్య వివాహాలు జరగకుండా చూడాలని వాకర్స్ మిత్రులను కోరినారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ %అస్త్రశీం% అధ్యక్షులు శ్యామ్ రావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ చట్టం పట్ల అందరము అవగాహన తెచ్చుకుని తల్లిదండ్రులకు ఏదైనా కష్టం వస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి దరఖాస్తు చేస్తే అట్టి విషయంలో ట్రిబ్యునల్ లోని చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయము చేసేటట్లు కృషి చేస్త నాని తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా టివిజీవో అధ్యక్షులు నరేందర్వాకర్స్ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి, ప్రముఖ న్యాయవాది సుభాష్ గౌడ్, కిరాణా వర్తక సంఘం నాయకులు శబరి శ్రీనివాస్ పోస్టల్ ఎంప్లాయిస్ నాయకులు మల్లగౌడ్ మెడికల్ షాప్స్ అసోసియేషన్ నాయకులు సంగమేశ్వర్రిటైర్డ్ ఎల్ఐసి ఉద్యోగి సత్యనారాయణరిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి యాద గౌడ్ తదితరులు మాట్లాడినరు. ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం ఆర్డిఓ కార్యాలయంలో జరుపుకోవడం పట్ల వాకర్స్ అందరూ చాలా సంతోషము వ్యక్తం చేసినారు. వాకర్స్ అందరూ ఈ సందర్భంగా మెదక్ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు శివాజీ, మనోహ ర్ ప్రముఖ వ్యాపారి నాగమల్లి లింగం, మాచర్ల బిక్షపతి, నాగమల్లి మాణిక్యం సిద్ధిరాములు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, రెడ్డి బీడీ ఫ్యాక్టరీ అధినేత మల్లారెడ్డి, ప్రముఖ కార్పెంటర్ బ్రహ్మచారి ఇరిగేషన్ ఎంప్లాయిస్ మాజీ నాయకులు సిద్ధిరాములు సీనియర్ పాత్రికేయులు మురళి ప్రముఖ స్వర్ణకారులు వెంకటేశం లతోపాటు సుమారు 55 మంది తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును చేదించిన పోలీసులు

అల్వాల్ సర్కిల్ మార్చ్ 31 (సాక్ష్యం న్యూస్): అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మీ నగర్ కాలనీలో ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు చేధించారు. చోరీకి పాల్పడ్డ



కౌశిక్, రవితేజలను అరెస్టు చేసిన అల్వాల్ పోలీసులు నిందితుల నుండి 9 లక్షల విలువైన 12 తులాల బంగారంతో పాటు ద్విచక్ర వాహనం, ఒక సుత్తె స్వాధీనం చేసుకున్నట్లు పేట్ బషీర్ బాద్ ఏసిపి రాములు తెలిపారు. హస్మత్ పెట్ కు చెందిన కౌశిక్, ఎల్బీనగర్ కు చెందిన రవితేజలు తొమ్మిదవ తరగతి వరకు కలిసి చదువుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో చదువు మానేసి ఒకరు బట్టల షాపులో సేల్స్ మెన్ గా, మరొకరు స్వీపర్ గా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 27న కౌశిక్, రవితేజలు ఓ ఫంక్షన్ లో కేటరింగ్ పనికి వెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. పని ముగించుకొని మద్యం సేవించి దొంగతనం చేయాలని నిర్ణయించుకుని ద్విచక్ర వాహనంపై తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి లక్ష్మీ నగర్ కాలనీలో తాళం వేసి ఉన్నా ఇంట్లో తాళాలు పగలగొట్టి అల్మారా లో ఉన్న విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకుని పారిపోయినట్లు తెలిపారు. దాదాపు 100 సిసి కెమెరాలు పరిశీలించి నిందితుల ఆచూకీ కనుగొని కానాజీ గూడలో వారిని పట్టుకున్నట్లు పేట్ బషీర్ బాద్ ఏసిపి రాములు పేర్కొన్నారు.

## అనంత సాగర్ లో వక్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లా.కొండాపూర్: వక్ఫ్ ఏమైన్ మెంట్ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా అన్యాయంగా పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డ్ సవరణ



బిల్లు తీసుకువచ్చి జెపిసి కమిటీ పేరుతో డ్రామాలాడుతోందని ముస్లిం మత పెద్దలు ఆరోపించారు. సోమవారం రంజాన్ పండగ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు కొండాపూర్ మండలంలోని అనంత సాగర్ లోని సెంటర్ లో ఈద్గాలో ప్రార్థనల అనంతరం నల్ల రిబ్బన్ లు ధరించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు పేరుతో వక్ఫ్ ఆస్తులను కాజేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇది హేయమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్ పి కో ఆప్షన్ సభ్యుడు అమీనొద్దీన్, ముస్లిం పెద్దలు వహీద్, జలీల్, జాకీర్, అజీమ్ పాష, మోహీన్, మహా మూద్, చాంద్ పాషా, ఆయాజ్ లున్నారు.

## ఎర్రగొండపాలెంకు త్వరలో మంచి రోజులు రానున్నాయి : డాక్టర్ మన్నె

**రంజాన్ వేడుకల్లో పాల్గొన్న " డాక్టర్ మన్నె రవీంద్ర " డా"మన్నె కు ఈద్ముబారక్ తెలిపేందుకు పోటెత్తిన ముస్లింలు..!**

**మండే ఎండలో నిల్చున్న డాక్టర్ మన్నె రవీంద్రకు గొడుగు వేసిన ముస్లిములు..!**

బ్యూరో ఇంచార్జి, సాక్ష్యం: ఎర్రగొండపాలెంలో ఈదుల్ ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.లౌకికత్వాన్ని కాపాడుతూ శాంతియుతంగా నెలరోజులు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలకు పశ్చిమ ప్రాంత ప్రాణదాత, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు సోమవారం రంజాన్



పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.ఒకరికొకరు ఈద్ముబారక్ చెప్పుకొన్నారు.మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సోమవారం నాడు ఎర్రగొండపాలెం పట్టణంలో గల పెద్ద మసీదు నందు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న అనంతరం ముస్లింలంతా అధిక సంఖ్యలో అప్పటికే శుభాకాంక్షలు తెలిపేందుకు డాక్టర్ మన్నె రవీంద్ర మండే ఎండలో ఎదురుచూస్తుండగా ముస్లింలు అక్కడికి చేరుకోగానే ముందు వరుసలో నిల్చుని ఉన్న కలెక్షన్ బాబు బృందానికి శుభాకాంక్షలు తెలిపి,డాక్టర్ మన్నె రవీంద్ర వద్దకు రాగానే మన పెద్దాయన మన కోసం మండే ఎండలో నిల్చడం పట్ల ముస్లిముల మనసులని కదిలించింది..స్పందించిన ముస్లింలు..వెంటనే వెయ్యరా గొడుగు అన్నట్లుగా..ప్రత్యేకంగా గొడుగు వేయించి మరి..ముస్లింలంతా డాక్టర్ మన్నే రవీంద్ర వద్దకు చేరుకొని ప్రేమతో గౌరవంగా అలింగణం చేసుకుంటూ ఒకరికొకరుతో ఈద్ ముబారక్ చెప్పుకుంటూ వందలాదిమంది ముస్లిములు పోటెత్తడంతో సుమారుగా మూడు గంటలపాటు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు చౌదరి,మాజీ మండల కన్వీనర్ షేక్ జిలాని,నియోజకవర్గ తెదేపా ముస్లిం మైనార్టీల అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ,మండల స్థాయి నాయకులు పోతిరెడ్డి వెంకటరమణారెడ్డి,వడ్లమూడి లింగయ్య చౌదరి,రామచంద్రయ్య చౌదరి,మూడమంచు గురవయ్య యాదవ్ ,యువ నాయకులు ఎం మరియ బాబు,షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో 51 కరువు మండలాల ప్రకటన

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి,మార్చి31(సాక్ష్యం): వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ- నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు-, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

## కొడాలి నానికి తీవ్ర గుండె సంబంధ వ్యాధి

అమరావతి,మార్చి31(సాక్ష్యం): మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను ప్రత్యేక విమానంలో ముంబైకు బయలుదేరి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె సంబంధిత వ్యాధితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఎఐజి ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో నాని చేరారు. అయితే ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలీకృతం కాకపోవడంతో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు. చాలా యాక్టివ్‌గా ఉన్న నాని.. ఆ తరువాత జీర్ణకోస సంబంధిత వ్యాధి ఉందంటూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరారు. అయితే కొడాలి నానిని పూర్తిగా పరీక్షించిన వైద్యులు.. ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు న్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీ చేయాలని భావించారు వైద్యులు. అయితే సర్జరీ క్రిటికల్‌గా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ముంబైకు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయనను ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్‌లో సోమవారం ముంబైకు తరలించారు.

## నేతల చుట్టూ తిరిగితే పదవులు రావు

**ప్రజల్లోకి వెళితేను గుర్తింపు దక్కుతుంది**
**వారికే పార్టీ పరంగా పదవులు వరిస్తాయి**
**విభేదాలు వీడి కలసికట్టుగా పనిచేయాలి**
**యలమంచిల టిడిపి కార్యకర్తల సమావేశంలో లోకేశ్**

అనకాపల్లి,మార్చి 31(సాక్ష్యం): అందరం కలిసి పోరాడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర తిరిగి రాశామని..164 స్థానాలు కైవసం చేసుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ అన్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, అయితే కొందరు తమచు÷-టూ తిరిగితే పదవులు వస్తాయని అనుకుంటున్నారని, అలాంటి అవకాశం లేదని ముక్కుసూటిగా చెప్పారు. సోమవారం యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఎవరెంతగా కష్టపడితే అంతగా గుర్తింపు ఉంటుందన్నారు. అందరి చిట్టాలు కంప్యూటర్లలో ఉన్నాయని, చంద్రబాబు నేరుగా పర్యవేక్షిస్తారని అన్నారు. నాయకలు చుట్టూ తిరిగితే లాభం లేదని గుర్తించాలన్నారు. జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలమని, ఆ తర్వాతే ఎవరైనా అని స్పష్టం చేశారు. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. అలకలుమాని పార్టీ కోసం పని చేయాలని కోరారు. మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నామని తెలిపారు. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే తాను ఎక్కువగా పోరాడుతుంటానని వెల్లడించారు. ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తామన్నారు. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలని తెలిపారు. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారని.. ఎన్నో కేసులుపెట్టి హింసించారన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే అని తెలిపారు. తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సర్పంచ్‌లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని అన్నారు. తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తరుముకొస్తున్న మంచినీటి ఎద్దడి

### సమమర్ స్టోరేజీ ట్యాంక్‌లు ఏర్పాటు చేయండి

కడప,మార్చి 31(సాక్ష్యం): కడప నగరంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నగరంలోని మురికివాడలు, మారుమూలనున్న శివారు ప్రాంతాలకు సరఫరా చేస్తున్న నీటి నమూనాలను ప్రయోగశాల ద్వారా పరీక్షించాలని అన్నారు. రాయలసీమ జిల్లాలోని అన్ని ప్రధాన నగరపాలక సంస్థల్లో స్థానిక అవసరాలకు సరిపడా నీటిని నిలువ చేసుకోవడానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్నాయి. కడప నగరపాలక సంస్థలో మాత్రం నీటిని నిలువ చేసుకునే జలాశయాలు లేవు అని అన్నారు. పెన్నా నదిలో మోటార్లు బిగించి బండి కనుమ వాటర్ గండి వద్ద క్లోరిన్ కలిపి నేరుగా వివిధ దశల్లో నగరంలోని పలు ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని పంపిణీ చేస్తున్నారు అన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి ఇళ్లకు నీటిని చేర్చే డిస్ట్రిబ్యూటరీ పైప్ లైన్లు నాగరాజు పేట, మోచంపేట, బెల్లంమండి, అగాడి తదితర ప్రాంతాల్లో మురుగు కాలువల్లో ఉన్నాయి అని తెలిపారు. త్రాగునీరు సరఫరా విధానంలో ఇబ్బందులు గమనించిన నగర ప్రజలు 90 శాతం మంది ప్రజలు తాగటానికి డబ్బా నీటిని కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ శుద్ధ మంచినీటి ప్రయోగశాల చేస్తున్న పరీక్షలతోపాటు- నీటిలో మలిన కణాల అంచనా పరీక్ష, నీటిలో ఉన్న ఖనిజాలు లవణాలు పరిమాణాన్ని కొలవడానికి చేసే పరీక్ష, నీటిలో క్లోరిన్ స్థాయిలను తనిఖీ చేయడానికి చేసే పరీక్ష, నీటిలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాలను గుర్తించడం చేసే పరీక్షలు చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు తక్షణ నిర్మించాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

### పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు

### ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్

విశాఖపట్టణం,మార్చి31(సాక్ష్యం): విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ- ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు.. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు..

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు-ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు-ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.



# హైదరాబాద్ కంటే గొప్పగా విశాఖ : మంత్రి లోకేశ్‌కుమార్

తిరుపతి,మార్చి31(సాక్ష్యం): త్వరలోనే ఎవరూ ఊహించని విధంగా విశాఖను అన్ని రంగాల్లో హైదరాబాద్‌కంటే ముందు ఉంచుతానని మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో పర్యటినస్తున్న మంత్రి ఆర్కే బీచ్ వద్ద వరుణ్ గ్రూప్ నిర్వహిస్తున్న వరుణ్ బే సౌండ్స్ హెూటల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వరుణ్ బే సాండ్స్ హెూటల్ విశాఖకు ఐకానిక్ గా మారనుందన్నారు. విశాఖ పరిశ్రమలు, ఐటీ హబ్‌గా మార్చుతున్నామన్నారు. గడిచిన 10 నెలల్లో విశాఖకు చాలా ప్రాజెక్టులు తీసుకువచ్చామని.. రానున్న 5 సంవత్సరాల్లో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా మార్చుతామని చెప్పారు. గడిచిన 10 నెలల్లోనే విశాఖకు టీసీఎస్, మెటల్ ప్లాంట్, హైడ్రోజన్ ప్లాంట్ వంటి సమస్యను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. ' మన ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు.. స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ చేయమంటున్నారు' అని అన్నారు. ఉత్తరాంధ్రలోనే ట్రిలియన్ డాలర్ ఎకానమీని తీసుకొస్తామని గర్వంగా చెప్తున్నామని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి థాంక్స్ చెప్పాలని... 9 నెంబర్లలో లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా ఉన్న విశాఖను పదోవ స్థానానికి దించారని విమర్శలు గుప్పించారు. ఎంపీ భరత్, విశాఖ శాసనసభ్యులు దృష్టి సారించి విశాఖను 5వ లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా నిలబెడతారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఐటీ డెస్టినేషన్‌గా మారుతుందన్నారు. విశాఖను దేశంలోనే ఐదవ ఎకనామిక్ క్యాపిటల్‌గా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని.. విశాఖను ఒక బ్రాండ్‌గా మార్చుతామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ఫలితాల్లో తనకు రాష్ట్రంలో అత్యధిక మెజార్టీల స్థానాల్లో మూడవ స్థానం వచ్చినందుకు కొంచెం బాధనిపించిందని.. కానీ మొదటి రెండు అత్యధిక మెజారిటీ స్థానాలు విశాఖకు వచ్చాయన్నారు. దీన్ని బట్టి విశాఖ ప్రజలు తమపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకున్నారని అర్థమైందన్నారు. విశాఖ అభివృద్ధి చేసి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వరుణ్ గ్రూప్ నిర్మాణం చేపడుతున్న వరుణ్ బే సాండ్స్ హెూటల్ కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు... భారతదేశంలోనే ఒక ఐకానిక్ ప్లేస్‌గా మిగులుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ వైపు పరుగులు పెడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, పర్యాటకంగా, ఐటీ పరంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబును విశాఖపట్నం ఎయిర్‌పోర్టులోకి నగరంలోకి రాకుండా అడ్డగించారన్నారు. విజయనగరం తీర్థాలు గుడికి వెళుతుంటే బుల్డేజర్లు, జేసీబీలు పెట్టి రాకుండా చేయాలని చేశారని మండిపడ్డారు. లులు గ్రూప్ కూడా త్వరలో విశాఖకు వస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని... ఇప్పటికే రోడ్ మ్యాప్ కూడా పూర్తయిందని వెల్లడించారు. విశాఖ అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అనువైన ప్రాంతమన్నారు. హెూటల్స్, కాన్సెర్ట్స్, క్రికెట్ మ్యాచ్లు జరిగే వైబ్రేంట్ సిటీ విశాఖపట్నం అని తెలిపారు.



# సెలవుల్లో పనిచేసిన రిజిస్ట్రార్ కార్యాలయాలు

### దాదాపు 16 కోట్ల ఆదాయం సమకూరినట్లు అంచనా

అమరావతి,మార్చి31(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆది, సోమవారాల్లో సెలవు రోజులైనా కూడా పనిచేశాయి. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 30, 31 చివరి రోజులు కావటంతో ఈ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో సిబ్బంది ఉగాది పండుగ, రంజాన్ పండుగ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి విధులు నిర్వర్తించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లును నిర్వహించారు. శనివారం అమావాస్య కావటంతో ఆదివారం ఉగాది పండుగ రోజు కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇక సోమవారం రంజాన్ పండుగ రోజు కూడా స్వల్ప సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఉగాది పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల రూపాయల ఆదాయం రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమకూరింది. ఇందులో 2 కోట్ల ఆదాయం గుంటూరు జిల్లా నుంచి వచ్చింది. సాధారణ రోజుల్లో రోజుకు 30 కోట్లకుపైగా ఆదాయం ప్రభుత్వానికి ప్రతి రోజు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి వస్తుంది. అయితే, ఆ మేర ఆదాయం రాకపోయినప్పటికీ సెలవు రోజుల్లో కొంత మేరకు ఆదాయం వచ్చిన-ల్ల÷టెంది. రెండో రోజున కూడా ఇదే విధంగా 8 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజులుకావటంతో టాక్స్ రిటర్న్ లో ఆదాయాలు, ఆస్తుల వివరాలు చూపించే వారు రిజిస్ట్రేషన్లు చేయించుకోవటానికి వెసులుబాటు- కూడా ఈ రెండు రోజులు ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అయితే, రెండు రోజుల్లో కలిపి.. మొత్తంగా రూ.10 కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు-గా తెలుస్తోంది.. సాయంత్రం వరకు రూ.10.90 కోట్ల ఆదాయం వచ్చినట్టు-గణాంకాలు చెబుతున్నాయి.. పూర్తిస్థాయి లెక్కలు తేలే సరికి మరికొంత ఆదయాం సమకూరే అవకాశం ఉందంటు-న్నారు.. మొత్తంగా.. సెలవు రోజుల్లో పనిచేయడంతో రూ.10.90 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది..




# యువత కోసం పవన్ తపన

### ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం
### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

విశాఖపట్టణం,మార్చి31(సాక్ష్యం): యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ



స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అదర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## రంజాన్ సందర్భంగా హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ కలసిన మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షేక్ అలీ!!

సాక్ష్యం న్యూస్,శివంపేట.



సమాజంలో సమానత్వం, సోదరభావం, మతసామరస్యంతో అతి పవిత్ర రంజాన్ పండగను , మైనార్టీ సోదరులు , జిల్లాలోని ముస్లిం సోదరులందరికి మరియు మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ అలీ రంజాన్ పర్వదిన సందర్భంగా హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రామానాన్ని అనుసరించే ఇస్లామిక్ కేలండర్ తొమ్మిదవ నెల 'దీనిని పవిత్ర రంజాన్' మాసమని ముస్లిం సోదరులు భావిస్తారని ఆయన తెలిపారు. మానవుల మార్గ దర్శనం కోసం, సమాజంలో విలువల విస్తృత్రి కోసం "అల్లా" పవిత్ర ఖురాన్ గ్రంధం అవతరిం పజేశారని, అల్లాను వేడు కుంటూ ప్రశాంత వాతావర ణంలో, కుటుంబ సభ్యులతో ఆనందంగా సోమవారం రంజాన్ పండగను జరుపుకున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జనగామజిల్లా కలెక్టర్ మహమ్మద్ రిజ్వాన్ భాష

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా కేంద్రం లో సోమవారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ మహమ్మద్ రిజ్వాన్ భాష గారికి మరియు చాలామంది ముస్లిం సోదరులకు



రంజాన్ పండగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ జిల్లా రియల్టర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తెలంగాణ క్రైస్తవ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ బక్క శ్రీనివాస్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల గురించి అవగాహన కలిగి ఉండాలి

### ఖానాపురం ఎస్ఐ రఘుపతి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో( సాక్ష్యం న్యూస్ ) :



హొ అప్రమత్తత ,హొఅవగాహన ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చునని , సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలనిహొ వరంగల్ జిల్లాహొ ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ . రఘుపతి అన్నారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూహొసైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయారా? మీ డబ్బును పోగొట్టుకున్నారా? అయితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.హొ ఏ బ్యాంక్ ఉద్యోగి ఖాతాదారునికి ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు,హొఎటీఎం , పిన్ , ఓటీపిహొలాంటి వివరాలు అడగరన్నారు.హొతక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయి అని అపరిచితులు చెప్పితే నమ్మవద్దని సూచించారు. ఫోన్ కు , మెయిల్ కు , సోషల్ మీడియా ఫేస్ బుక్ , వాట్సప్ , ఇన్స్టాగ్రాం లాంటి మాధ్యమాలలో వచ్చే మెస్సేజ్ లు,హొబ్లూ లింక్ లు అనుసరించి డబ్బు పెట్టుబడులు పెట్టవద్దన్నారు.హొబహుమతులు వచ్చాయి , తక్కువ వడ్డీకి లోన్ అందుబాటులో,హొతక్కువ రేటుకు వస్తువులు వాహనాలు ఉన్నాయి ,హొమంచి ఉద్యోగాలు ఉన్నాయి అని చెప్పి ప్రాసెసింగ్ , రిజిస్ట్రేషన్ కు ఫీజు కట్టాలి అని చెప్పితే నమ్మి డబ్బులు చెల్లించవద్దు అని కోరారు.హొమీ పిల్లలు డ్రగ్స్ కేసులో , అక్రమ రవాణా లాంటిహొకేసుల్లోహొఇరుకున్నారు కేసుల నుండి తప్పిస్తాం అంటూ ఏసీబీ , కస్టమ్స్ , సీఐడీ , సీబీఐహొనుండి పోలీసు అధికారులం మాట్లాడుతున్నాం అని బెదిరిస్తారు పోలీసులు అని నమ్మి భయపడి డబ్బులు చెల్లించవద్దని అన్నారు.హొఇలాంటి వాటి వెనుక సైబర్ మోసగాళ్ళు ఉంటారు అని గుర్తించాలన్నారు.హొప్రజలు సైబర్హొనేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాన్నారు.హొఅప్రమత్తత, అవగాహన ద్వారానే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని, సైబర్ నేరం జరిగిన మొదటి గంటలోనే ( గోల్డెన్హొఅవర్ ) ఫిర్యాదు చేయడం ద్వారా స్కామర్ అకౌంట్ నుహొ ఫ్రీజ్ చేసి పోయిన డబ్బు రికవరీ సులభతరమవుతుందనిహొ తెలిపారు.హొ సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోయారా? మీ డబ్బును పోగొట్టుకున్నారా? అయితే వెంటనే 1930కు కాల్ చేయాలనిహొసైబర్ క్రైం. జీఓవి. ఇన్హొఅనే వెబ్ సెట్లో ఫిర్యాదును నమోదు చేస్తే మీ డబ్బును తిరిగి పొందే ఆస్కారం ఉంటుందన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సంగోజు శ్రీనివాస్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:



రాజీవ్ యువ వికాసం పథకం గడువును ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఇదివరకు షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 4వ తారీఖు వరకు ఉండగా పలువురి విజ్ఞప్తి మేరకు పొడిగించినట్లు సమాచారం.

రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందించాలి. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలి. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలి. ప్రతి ఒక్క స్వర్ణకార సభ్యుడు రాజీవ్ యువ వికాస పథకం వినియోగించుకోవాలని అని అన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31 సాక్ష్యం న్యూస్

రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర



ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు లో నీ సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో. తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో



నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, మైనార్టీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశి రామ్ నాయక్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, పరిశ్రమల శాఖ జిఎం శ్రీమన్నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# ఖచ్చితంగా మద్దతు ధరల అమలు

## మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం

## రైతులను ఆదుకునేలా సహకార వ్యవస్థ

హైదరాబాద్,మార్చి31 : సహకార వ్యవస్థ రానురాను పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఎపిలో సహకార బ్యాంకులను గత ప్రభుత్వం దివాళా తీయించింది. అక్రమంగా డబ్బులను కొల్లగొట్టారు. ఇందులో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలుగా నిలిచాయి. సహకారరంగంపై నేతలు ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు.తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా సహకారపదవులు అనుభవించిన నేతలు ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సహకార సంఘాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతువిధానాలు రూపొందించడంలో ఇది పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధలు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం..

ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రైతుబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భరోసా కలిగించాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే



మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుభరోసా, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఏ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన పథకాలు సత్ఫలితాలు ఇవ్వాలి.

# సీసీకెమెరాలతో నేరాల గుట్టురట్టు

## కాలనీల్లో ఏర్పాటుకు ప్రోత్సాహం

హైదరాబాద్,మార్చి31 : శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల



పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. ఇటీవల అనేక నేరాల చిట్టాలను గుర్తించడంలో సిసి కెమెరాలు బాగు ఉపయోగ పడ్డాయి. అనేక క్రిమినల్ కేసులు సిసి కెమరాల దృశ్యాల ఆధారంగా ఛేదించారు. అందుకే జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ విశేషంగా కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.



## రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసిన ట్రస్మా నాయకుడు

భువనగిరి , సాక్ష్యం:
భువనగిరి పట్టణంలో రంజాన్ సందర్భముగ జిల్లా కార్యదర్శి మహమ్మద్



ఖదీర్ చిన్నా నాటి మిత్రునికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు లిరంజాన్ మాసపు ఉపవాస దీక్షలకు, ప్రార్ధనలకు చివరి అంకమైన "ఈద్- ఉల్- ఫితర్ " సోదరభావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మచ్చ కృష్ణ గౌడ్ బీసీ బీసీ వెల్ఫేర్ సునీల్ కుమార్ సాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతిరూపం:మొహమ్మద్ ఫాతిమా జహంగీర్

చిట్యాల మార్చి 31(సాక్ష్యం):
రంజాన్ మాసం ప్రతి మనిషిలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చిట్యాల మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా అన్నారు.




రంజాన్ పర్వదినాన్ని తన నివాసంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధపార్టీల నాయకులు పలువురు ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో తరాబీ ప్రార్థనలతో ఎంతో పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు మొహమ్మద్ జాహేద్, మొహమ్మద్ షాహేద్, మొహమ్మద్ ఆసీఫ్, అమాన్, ఫరాన్, ఫాజ్, ఇంతియాజ్, అజ్జిమ్, కిషన్ లాడ్ ఖాధియన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సత్యనారాయణ శర్మకు ఉత్తమ ఆధ్యాత్మిక ఉగాది పురస్కారం

చిట్యాల మార్చి 31(సాక్ష్యం):
సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణం ఎస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ విశ్వా వసు నామ ఉగాది పురస్కారాల వేడుకలలో మొర్సుగూడెం గ్రామ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అర్చకులు నాగార్జున సత్యనారాయణ శర్మకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ



శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఆధ్యాత్మిక ఉగాది పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ పురస్కార గ్రహీత పురుషోత్తమాచార్యులు నల్గొండ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మేరెడ్డి యాదగిరిరెడ్డి సాహితీ మేఖల సమస్త అధ్యక్షులు పున్న అంజయ్య తేజస్విని సాహితీ సంస్థ అధ్యక్షులు పెందోట సోము తదితరులు పాల్గొన్నారు.

## జీవకోటిని కాపాడుకోవాలి ! ( ఆధ్యాత్మికం )

తిరుమల,మార్చి30 : మనిషజతో పాటు కోటానుకోట్ల జీవరాశి ఈభూమ్మీద నివసిస్తోంది. ఇది ప్రకృతి ధర్మం. మనతో పాటు ఇవ మనుగడ సాగిస్తేనే మనకు కూడా జీవిక సాధ్యం. ఈ ప్రపంచంలో అనంత ప్రాణకోటి ఉంది. మనిషి తను బతుకుతూ.. తనపరిసరాలను బతికించుకోవాలి. తోటి జీవకోటిని కాపాడుకోవాలి. లేకుంటే మనమనుగడ కూడా ప్రశ్నార్థకం కాగలదు. జీవకోటిలో తెలివితేటలున్న మనిషి మాత్రం అనుకున్నదే తడవుగా ఫలితం వెంటనే కనబడాలని చూస్తాడు.పశు పక్ష్యాదులు, ఎడారుల్లో సంచరించే జీవులు, ఉభయచరాలు ఎంతో ఓర్పు, సహనంతో కాలం వెళ్ళబుచ్చుతాయి. ముమ్ముందు కాలం అనుకూలంగా ఉంటుందన్న ఆశతో ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకొని జీవిస్తాయి. ఒక పేదవాడు తన ఇంటిముందు ఓ మొక్క నాటాడు. కొన్ని రోజులకు అది పెరిగి పెద్దదయింది. అది పండ్లు ఇచ్చి ఆకలి తీర్చుతుందని ఆశపడ్డాడు. చాలా రోజులు ఎదురు చూశాడు. కాని, అలా జరగలేదు. తగినంత ఆహారం అందక శరీరంతోపాటు మనసూ బలహీనపడింది. ఫలితంగా, అతడి నిరీక్షణ- కాలాన్ని మరింత పొడిగించిన భావన కలగజేసింది. విసుగు తెప్పించింది. కోరిక నెరవేరలేదని అతడిలో కోపాగ్ని రగిలింది. విచక్షణా జ్ఞానం కోల్పోయాడు. పూత, కాత రెండూ లేని చెట్టు ఎందుకని దాన్ని నరికివేశాడు. మరుసటి రోజు తెల్లవారి లేచి చూస్తే పడిపోయిన చెట్టుకు ఒక పువ్వు పూసి ఉంది. ఆ సన్నివేశం చూశాక అతడిలో దుఃఖం పొంగు కొచ్చింది. ఆ చెట్టును పట్టుకుని విలపించాడు. తొందరపడ్డానని బాధపడ్డాడు. జీవితం ఇలాగే అనూహ్య తీర్పునిస్తుంది. కారణం, అది నిత్యనూతనం. అందువల్లే 'ఫలితం పని చేసేవాడి చేతిలో లేదు. అది కాలపురుషుడి నిర్ణయం' అని గీత చెబుతుంది. కాలనికి అనుగుణంగా మనం కూడా ముందుకు సాగాలి. అప్పుడే ఫలితం వస్తుంది.

# రచనలు సమాజాభివృద్ధికి తోడ్పడాలి :సిపిఎం నాయకులు

## డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

చిట్యాల మార్చి 31(సాక్ష్యం): నేటి రచనలు సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల లో సోమవారం నాడు డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ల ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రతిభ గల వారిని గుర్తించి సన్మానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ సాధించి, ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ గా ఉద్యోగం పొందిన వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి,ప్రమోధ సాహితీ సమితి ద్వారా ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టులు, కవి,రచయిత లు పాటి మోహన్ రెడ్డి,మిర్యాల ప్రకాష్, ఉపాధ్యాయ వృత్తి నుండి లెక్చరర్ గా ఉద్యోగం పొందిన దాసరి శ్రీరాములు,పలు సేవా కార్యక్రమాలు చేసి మనం ఫౌండేషన్ ద్వారా డాక్టరేట్ అవార్డు పొందిన బొడ్డు బాబురావు లను శాలువాలతో సన్మానించారు.

పలు రంగాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు.సన్మాన గ్రహితలు నర్రా ప్రవీణ్ రెడ్డి, పాటి మోహన్ రెడ్డి ,మిర్యాల ప్రకాష్ లు మాట్లాడుతూ తెలివి తేటలు ఎవరి సొత్తు కాదని,ఏ రంగమైనా కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని అన్నారు.

సేవలకు గుర్తించి సన్మానం జరిపే యువజన, విద్యార్థి విభాగాల నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బూరుగు గోపి,ఐతరాజు యాదయ్య, గాదె ఏళ్ల మారయ్య ,సిలివేరు యాదయ్య, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, తిరుపతి,



కార్యక్రమంలో యువజన సంఘం ఎల్లేష్, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్ధనలు

చిట్యాల మార్చి 31(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాలో ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నల్ల కండువాలు ధరించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జహంగీర్,అన్వర్,కరీం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు





ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముఖ్యంగా వక్స్ బోర్డ్ బిల్లు కి వ్యతిరేకంగా మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎస్కే ఇబ్రహీం భాయ్,ఎస్ కే ఫరీద్,ఎస్ కే జావీద్, చిట్యాల పట్టణంలోని మసీదుల మౌలానాలు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల పట్టణంలో రంజాన్ పండుగ
సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జడల చిన్న మల్లయ్య కోనేటి కృష్ణ,సిలువేరు శేఖర్, ఎస్ కే అప్సర్,ఎస్కే ఇబ్రహీం,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలు ఆలయాలలో ఉగాది పంచాంగ శ్రవణం

చౌటుప్పల్ , మార్చి 31(సాక్ష్యం):





చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం, శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం, నూతన శివాలయంలో నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం దేవస్థానాల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలు దేవస్థానంలో పండితులు విశ్వా వసు నామ సంవత్సరం పంచాంగ శ్రవణం ప్రాముఖ్యత గురించి భక్తులకు వివరించారు.పంచాంగ శ్రవణం అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి



వితరణ చేశారు. ఈ సందర్భంగా పలు దేవస్థానాల మాట్లాడుతూ..సామూహికంగా ప్రజలందరూ కలిసి ఉండాలని పండుగలు సూచిస్తాయని, రాష్ట్రం దేశం మరింత సస్యశ్యామలంగా ఉండాలనీ ఆకాంక్షించారు.ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడికి పూజలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, బాలాజీ రామకృష్ణ దేవాలయం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు గోశిక నరసింహ, పలు దేవస్థానంలో కమిటీ సభ్యులు, ధర్మకర్తలు, పుర ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్థ వెంకట్ రెడ్డి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని చౌటుప్పల్



మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థ వెంకటరెడ్డి శనివారం చౌటుప్పల్ మండలం సరళ మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకై పార్లమెంట్‌లో అనేక పోరాటాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత రాజగోపాల్ రెడ్డి కే దక్కిందన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులను పూర్తిగా నిర్మూలన చేసి ప్రతి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తేనే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన హామీ ప్రకారం రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, అది కూడా హోం శాఖ ఇవ్వాలని ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు. సరళ మైసమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మండల ప్రజలకు విశ్వ వసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## చౌటుప్పల్ మండల యాదవ సంఘం లో ఘనంగా ఉగాది వేడుకలు

చౌటుప్పల్ , మార్చి 31(సాక్ష్యం):
ఉగాది పండుగ సందర్భంగా చౌటుప్పల్ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవ సంఘం భవనంలో యాదవ కుల బాంధవులు తొలుత శ్రీకృష్ణ పూజ, పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, బక్ష్యాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల యాదవ కుల బాందవులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మిస్తున్న యాదవ భవనంలో నీటి బోరును యాదవ సంఘం రాష్ట్ర నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్ తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ





సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల యాదవ సంఘం శ్రేయస్సు కోసం పనిచేస్తున్న యాదవ కుల బాంధవులను , బావన నిర్మాణానికి తమ వంతుగా ఆర్థికంగా సేవలు అందిస్తున్న యాదవలను గౌరవించుకునే విధంగా ఉగాది పండుగ దిన సందర్భంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మునుముందు ఈ భవన నిర్మాణం కోసం యాదవ కుల బాంధవులు ప్రతి ఒక్కరూ తమ సహాయక సహకారాలు అందించాలని వారు ఆకాంక్షించారు. విశ్వ వసునామ సంవత్సరం రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంతో, ఆనందంతో, అభివృద్ధితో నిండిన సంవత్సరం కావాలని మనసారా కోరుకుంటూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అఖిల భారత యాదవ మహాసభ డివిజన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్, నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, యాదవ కుల బాంధవులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రమోద సాహితీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

### ప్రముఖ కవులకు ఉగాది పురస్కారాలు

చిట్యాల మార్చి 31(సాక్ష్యం)బీ
ప్రతి కవికి ఒక సామాజిక లక్ష్యం ఉంటుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం నాడు చిట్యాల పట్టణంలో ప్రమోద సాహితీ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణము కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. విశిష్ట పురస్కారాలకు ఎంపికైన కవి డాక్టర్ సాగర్ల సత్తయ్య, కథా రచయిత కార్టూనిస్ట్ పాటి మోహన్






రెడ్డి,ద్విబాషా కవి సర్దార్ బహుదూర్ సింగ్,అభ్యుదయ కవి మిరియాల ప్రకాష్ లను ప్రమోద సాహితి సన్మానించి జ్ఞాపికలు అందజేసి మాట్లాడుతూ కవిగా నిలదొక్కుకోవడానికి చాలా శ్రమించాలని సమాజంలో ఉన్న రుగ్మతులను పోగొట్టడానికి రచనలు చైతన్య పరుస్తాయని అన్నారు. రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ కు కూకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రమోద సాహితీ గత 30 సం.గా కవి సమ్మేళనాలను నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి మాట్లాడుతూ కవి సమ్మేళనాలలో మహిళలు కూడా పాల్గొని తమ గళ్ళాన్ని విప్పాలని చదువు ద్వారానే మహిళలను చైతన్యం పెరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు,ప్రమోద సాహితి అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, వనమా వెంకటేశ్వర్లు,జిట్టా నగేష్,బెల్లి సత్తయ్య కుకుడాల గోవర్ధన్,కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి,తాడూరు చంద్రం, సిలువేరు నరసింహ,నర్రా బిక్షం రెడ్డి,పొన్నం లక్ష్మయ్య,సిలివేరు కృష్ణ,కాసుల ఆంజనేయులు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ముంబై ఇండియన్స్ ఘన విజయం!

## ఎట్టకేలకు బోణీ కొట్టిన ముంబై

## కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపు

### నిప్పులు చెరిగిన అశ్వని కుమార్..

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. వరుసగా రెండు పరాజయాల తర్వాత హోమ్ గ్రౌండ్‌లో అదిరిపోయే విజయాన్నందుకుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో సోమవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన ముంబై ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్ 16.2 ఓవర్లలో 116 పరుగులకు కుప్పకూలింది. అంగ్‌క్రిష్ రఘువంశీ(16 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26), రమణ్‌దీప్ సింగ్(12 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 22) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో అశ్వని కుమార్(4/24) నాలుగు వికెట్లు తీయగా.. దీపక్ చాహర్(2/19) రెండు వికెట్లు పడగొట్టాడు. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా, విఘ్నేష్ పుతుర్, మిచెల్ సాంట్నర్ తలో వికెట్ తీసారు.అనంతరం ముంబై ఇండియన్స్ 12.5 ఓవర్లలోనే 2 వికెట్లకు 121 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(12), విల్ జాక్స్(16) విఫలమైనా.. ర్యాన్ రికెల్టన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 27 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశారు. కేకేఆర్ బౌలర్లలో ఆండ్రీ రస్సెల్(2/235) రెండు వికెట్లు దక్కాయి. ఈ భారీ విజయం ముంబై ఇండియన్స్ నెట్ రన్‌రేట్‌ను కూడా మెరుగుపర్చింది. పవర్ ప్లేలోనే కోల్‌కతా నైట్‌రైడర్స్ నాలుగు వికెట్లు కోల్పోవడం మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. పిచ్ నుంచి లభించిన సహకారాన్ని అందిపుచ్చుకున్న ముంబై బౌలర్లు ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, అశ్వని కుమార్ నిప్పులు చెరగడంతో.. సునీల్ నరైన్(0), క్వింటన్ డికాక్(1), రహానే(11), వెంకటేశ్ అయ్యర్(3) పెవిలియన్ క్యూ కట్టారు. ఆ తర్వాత అశ్వని కుమార్ కేకేఆర్‌ను కుదురుకోనివ్వలేదు. తన తొలి బంతికే అజింక్యా రహానేను ఔట్ చేసి అందర్నీ ఆశ్చర్యపరిచిన అశ్వని కుమార్.. తన రెండో ఓవర్‌లో డేంజరస్ రింకూ సింగ్‌తో పాటు మనీష్ పాండేను పెవిలియన్ చేర్చాడు. మూడో ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్ ఆండ్రీ రస్సెల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో అరంగేట్ర ఐపీఎల్ మ్యాచ్‌లోనే అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. హార్దిక్ పాండ్యా అద్భుత కెప్టెన్సీ కూడా ముంబై విజయానికి కలిసొచ్చింది.



అరంగేట్ర పేసర్ అశ్వని కుమార్(4/24) నిప్పులు చెరిగాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్‌రైడర్స్ 16.2 ఓవర్లలో 116 పరుగులకు కుప్పకూలింది. అంగ్‌క్రిష్ రఘువంశీ(16 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26), రమణ్‌దీప్ సింగ్(12 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 22) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో అశ్వని కుమార్‌తో పాటు దీపక్ చాహర్(2/19) రెండు వికెట్లు పడగొట్టాడు. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా, విఘ్నేష్ పుతుర్, మిచెల్ సాంట్నర్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్‌కు శుభారంభం దక్కలేదు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, అశ్వని కుమార్ చెలరేగడంతో పవర్ ప్లేలోనే కేకేఆర్ 4 వికెట్లు కోల్పోయింది. సునీల్ నరైన్(0) డకౌటవ్వగా.. డికాక్(1), రహానే(11), వెంకటేశ్ అయ్యర్(3) తీవ్రంగా నిరాశపరిచారు. అంగ్‌క్రిష్ రఘు వంశీ, రింకూ సింగ్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా ముంబై బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. క్రీజులో సెట్ అయిన రఘువంశీని హార్దిక్ ఔట్ చేయగా.. రింకూ సింగ్‌ను అశ్వని కుమార్ పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే ఇంపాక్ట్ ప్లేయర్ మనీష్ పాండే(19)తో పాటు ఆండ్రీ రస్సెల్(5)ను క్లీన్ బౌల్డ్ ఔట్ చేసిన అశ్వని.. కేకేఆర్ పతనాన్ని శాసించాడు. హర్షిత్ రాణాను విఘ్నేష్ పుతుర్ ఔట్ చేయగా.. రమణ్‌దీప్(22) సింగ్‌ను మిచెల్ సాంట్నర్ పెవిలియన్ చేర్చి కేకేఆర్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. అశ్వని కుమార్‌కు మరో ఓవర్ బౌలింగ్ ఇవ్వకుండా హార్దిక్ పాండ్యా.. అతని ఐదు వికెట్ల ఘనతను అడ్డుకున్నాడు.

# రియాన్ పరాగ్‌కు ఫైన్

## స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌కు స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధించారు. ఐపీఎల్ 2025లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైన రెండో కెప్టెన్ రియాన్ పరాగ్. అతని కంటే ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా ఇదే కారణంతో జరిమానా ఎదుర్కొన్నాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఆ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ జట్ల కెప్టెన్‌లు చెల్లించాల్సిన మొత్తం ఇది. ఐపీఎల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, స్లో ఓవర్ రేట్‌కు సంబంధించి రియాన్ పరాగ్ జట్టు చేసిన మొదటి తప్పు ఇది కాబట్టి, ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సెక్షన్ 2.22 ప్రకారం అతనికి రూ. 12 లక్షల జరిమానా విధించామని పేర్కొంది. రియాన్ పరాగ్ కంటే ముందు, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో అతను ఒక మ్యాచ్ నిషేధం తర్వాత తిరిగి వచ్చాడు. ఆ నిషేధం కూడా స్లో ఓవర్ రేట్ కారణంగానే విధించబడింది. వాస్తవానికి, ఒక సీజన్‌లో ఒక కెప్టెన్ మూడుసార్లు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడితే, అతనికి ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. రియాన్ పరాగ్ విషయానికొస్తే, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని కెప్టెన్సీ, బ్యాటింగ్ రెండూ అద్భుతంగా సాగాయి. ధోని కోసం అతను స్పిన్నర్ల ఓవర్లను ఆదా చేసిన విధానం, కెప్టెన్‌గా అతని ఆ నిర్ణయానికి మంచి ప్రశంసలు లభించాయి. అలాగే బ్యాటింగ్‌లో అతను 28 బంతుల్లో 37 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 6 పరుగుల దూరంలో ఆగిపోయింది. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి ఓవర్‌లో చెన్నై విజయానికి 19 పరుగులు అవసరం కాగా, ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ దానిని సమర్థవంతంగా అడ్డుకొని తన జట్టుకు విజయాన్ని అందించాడు.



# నేను తెలుగు సినిమాలు చూస్తా



తాను తెలుగు సినిమాలు చూస్తానని శ్రీలంక స్టార్ స్పిన్నర్, రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వానిందు హసరంగా తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హసరంగా (4/35) అద్భుత ప్రదర్శన కనబర్చాడు. క్రీజులో సెట్ అయిన రాహుల్ త్రిపాఠి(23), రుతురాజ్ గైక్వాడ్(63), శివమ్ దూబే(18)లతో పాటు విజయ్ శంకర్(9)ను హసరంగా పెవిలియన్ చేర్చి సీఎస్‌కే పతనాన్ని శాసించాడు.వికెట్ తీసిన ప్రతీసారి పుష్ప ఐకానిక్ 'తగ్గేదేలే'స్టైల్‌లో హసరంగా సంబరాలు చేసుకున్నాడు. ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హసరంగాను.. పుష్ప సెలెబ్రేషన్స్ గురించి ప్రశ్నించగా.. తాను తెలుగు, తమిళం, మళయాళం సినిమాలు చూస్తానని వెల్లడించాడు.'బేసిక్స్ తగ్గట్లు నేను బౌలింగ్ చేశాను. స్టంప్ లైన్‌తో పాటు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్‌లో బంతులు వేసాను. మా బ్యాటర్లు భారీ లక్ష్యాన్ని నమోదు చేయడంతో మా పని సులువైంది. రుతురాజ్ గైక్వాడ్‌ను ఔట్ చేయడం చాలా సంతోషాన్నిచ్చింది. అతను డేంజరస్ బ్యాటర్. అతను ఔటవ్వకుంటే.. మ్యాచ్‌ను మా నుంచి లాగేసేవాడు. మా ఫీల్డర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్ ఇచ్చిన క్యాచ్‌లు అద్భుతంగా అందుకున్నారు. వికెట్ తీసినప్పుడు పుష్ప స్టైల్‌లో సంబరాలు చేసుకోవడం నచ్చింది. భారత్‌లో నేను తెలుగు, మలయాళంతో పాటు తమిళ సినిమాలు చూస్తుంటా. మరీ ముఖ్యంగా పుష్ప సినిమాను చాలా సార్లు చూశాను. అందుకే అలా సంబరాలు చేశాను. మా జట్టుకు అద్భుతమైన బౌలింగ్ లైనప్ ఉంది. మిడిల్ ఓవర్లలో కట్టడి చేస్తున్నాం. జట్టులో నాకు విభిన్నమైన బాధ్యతలు ఉన్నాయి. కొత్త బంతితో పాటు పాత బంతితో బౌలింగ్ చేయాలి.'అని హసరంగా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ ద్వారా హసరంగా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓ మ్యాచ్‌లో నాలుగు అంతకంటే ఎక్కువ వికెట్ల ప్రదర్శన చేసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో సోహైల్ తన్వీర్.. సీఎస్‌కేపైనే ఆరు(6/14) వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే చెన్నైపై నాలుగు కంటే ఎక్కువ వికెట్లు తీసిన మూడో స్పిన్నర్ హసరంగ. 2011లో ముంబై తరఫున హర్భజన్ సింగ్(5/18), కేకేఆర్ తరఫున బ్రాడ్ హాగ్(4/29) 2015లో ఈ ఫీట్ సాధించారు.



# ధోనీ నిలకడలా ఆడలేకపోతున్నాడు

## ధోనీపై పరోక్ష వ్యాఖ్యలు చేసిన భజ్జీ!

ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ 9 పరుగుల తేడాతో ఓడిపోయింది. రాజస్థాన్ విధించిన 183 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై 176 రన్స్ కే పరమితమైంది. సీఎస్కే స్టార్ బ్యాటర్ ఎంఎస్ ధోనీ ఏడో స్థానంలో బ్యాటింగ్ వచ్చి 11 బంతుల్లో 16 పరుగులు బాదాడు. అయినప్పటికీ జట్టును విజయపథంలో నడిపించలేకపోయాడు. ఈ క్రమంలో ధోనీ నిలకడ, స్థిరత్వంపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సీఎస్కే బ్యాటర్ ఎంఎస్ ధోనీని మనం నిందించలేము. చెన్నై బ్యాటర్లను కట్టడి చేసిన ఘనత రాజస్థాన్ రాయల్స్ బౌలర్లకే దక్కుతుంది. ధోని, జడేజా గతంలో ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ లను గెలిపించారు. కానీ ఈసారి అలా చేయలేకపోయారు.



# రోహిత్ ముంగిట అరుదైన రికార్డు..



ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడినప్పుడల్లా చాలా ఉత్కంఠభరితంగా ఉంటుంది. ఈ ఐపీఎల్ మ్యాచ్‌లలో చాలా మంది గొప్ప బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. కానీ కొంతమంది ఆటగాళ్ల రికార్డు ప్రత్యేకమైనది. అలాంటి వారిలో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఒకరు. రోహిత్ శర్మ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై అద్భుతంగా రాణించాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రోహిత్ శర్మ 900 పరుగులు సాధించాడు. అయితే ఐపీఎల్ 2025లో మొదటి రెండు మ్యాచ్‌లలో రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరఫున బాగా రాణించలేకపోయాడు. కానీ ఇప్పుడు వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ముంబై ఇండియన్స్ తన మూడో మ్యాచ్ ఆడనున్న నేపథ్యంలో రోహిత్ శర్మకు అరుదైన రికార్డును సాధించే సువర్ణావకాశం లభించనుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లలో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఉన్నాడు. ఈడెన్ గార్డెన్స్ అయినా, వాంఖడే స్టేడియం అయినా రోహిత్ శర్మ ఎప్పుడూ కోల్‌కతాపై అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఇప్పటివరకు కేకేఆర్‌పై రోహిత్ శర్మ 954 పరుగులు చేశాడు. రోహిత్ స్ట్రైక్ రేట్ 128.05గా ఉంది. ఈ రోజు మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఇంకా 46 పరుగులు చేస్తే 1000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్ గా రికార్డు సృష్టించనున్నాడు. ఇప్పుడు హిట్ మ్యాన్ ఈ చారిత్రాత్మక ఘనతను సాధించగలడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# ఈ నెలలో జట్టులో చేరనున్న బుమ్రా

ఐపీఎల్-2025లో ముంబయి ఇండియన్స్ బోణీ కొ
ఇంకా శ్రమిస్తూనే ఉంది. ఈ సీజన్ లో తొలి విజయ
అందుకునేందుకు ఇంకా కష్టపడుతూనే ఉంది. మా
తో జరగనున్న మ్యాచులోనూ విజయం సాధిస్తుంద
తెలీదు. ఇలాంటి సమయంలో ముంబయి ఇండియ
గుడ్ న్యూస్ అందింది. ఇప్పటికే వరుస ఓటములతో
విమర్శలను మూటగట్టుకున్న ముంబై ఇండియన్స్ జట్టులోకి స్టార్ పేసర్ తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. అతడు మరెవరో కాదు, టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా. అతడు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాడని తెలిసింది. వెన్ను గాయంతో ఇబ్బంది పడుతోన్న అతడు పూర్తి ఫిట్ నెస్ సాధించాడో లేదో తెలీదు కానీ, అభిమానుల్లో ఉత్సాహాన్ని కలిగించే పనిని చేశాడు. ప్రస్తుతం
బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావ
పొందుతున్న అతడు.. నెట్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. తాజాగా బుమ్రా ప్రాక్టీస్ చేస్తున్న
వీడియో ఒకటి బయటకు వచ్చింది. ఇది కాస్త సోషల
మీడియాలో వైరల్ గా మారడంతో ముంబై ఇండియ
ఫ్యాన్స్ చూసి ఫుల్ ఖుషీ అవుతున్నారు. బుమ్రా.. సి
ఆస్ట్రేలియాతో జరిగిన ఐదో టెస్టులో గాయపడ్డాడు.
దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు కూడా
దూరమయ్యాడు. ఇక ఇప్పుడు ఐపీఎల్ 2025 ప్రార
31 కేకేఆర్ తో జరగనున్న మ్యాచుకు అందుబాటుల
కలుస్తాడని సమాచారం అందుతోంది. ముంబయి
సూపర్ జెయింట్స్ తో, ఏప్రిల్ 7న రాయల్ ఛాలెంజ
మ్యాచులకు అతడు అందుబాటులోకి వస్తాడో లేదో
ఇండియన్స్ హెడ్ కోచ్ జయవర్దనే కూడా స్పందిం
చెప్పలేం" అని పేర్కొన్నాడు.

# ఆదిత్య 369' సినిమాలో నటించడం నా అదృష్టం

## ఏప్రిల్ 4న అద్భుతం జరగబోతోంది.. రీ-రిలీజ్‌కి ప్రీ రిలీజ్ వేడుకలో నందమూరి బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా ఏప్రిల్ 4వ తేదీన రీ-రిలీజ్ అవుతోంది. భారతదేశ సినిమా చరిత్రలోనే టైమ్ ట్రావెల్ అనే పాయింట్ మీద రూపొందిన మొట్టమొదటి సినిమా 'ఆదిత్య 369'. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. నందమూరి బాలకృష్ణ ఈ సినిమాలో కృష్ణకుమార్ అనే యువకుడిగా, శ్రీకృష్ణదేవ రాయలుగా అద్భుతమైన నటన ప్రదర్శించారు. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమాను, 34 సంవత్సరాల తర్వాత 4K డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా మళ్ళీ ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక తెలుగువారి పర్వదినం ఉగాది నాడు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగింది.




కార్యక్రమం ప్రారంభంలో 'గౌతమీ పుత్ర శాతకర్ణి' సినిమాకి సంబంధించిన ఒక సన్నివేశాన్ని ఎ.వి.గా ప్రదర్శించారు. 'గౌతమీ పుత్ర శాతకర్ణి' సినిమాలో ఉగాది పర్వదినం గురించి చెప్పిన డైలాగ్‌ని ప్రదర్శించినప్పుడు అభిమానులు 'జై బాలయ్య' అని నినాదాలు చేశారు.

దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు చెన్నై నుంచి డిజిటల్ మాధ్యమం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ, 'ఈ సినిమాలో బాలకృష్ణ పోషించిన శ్రీకృష్ణదేవరాయలు పాత్ర బాగా హైలైట్ అయింది. అప్పటికే ఎన్టీ రామారావు గారు శ్రీకృష్ణదేవరాయల పాత్ర వేశారు. అలాగే 'మహామంత్రి తిమ్మరుసు'కు నేను పని చేశాను. స్క్రిప్ట్ కూడా ఒక వెర్షన్ రాశాను పింగళి నాగేంద్రరావు గారికి. ఆ రోజుల్లో నాచేత ఒకొక స్క్రిప్ట్ ఫస్ట్ వెర్షన్ రాయించేవారు. ఆ విధంగా తిమ్మరుసు స్క్రిప్ట్ లో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను. శ్రీకృష్ణదేవరాయల పాత్ర నాకు చాలా ఇష్టం. ఇక ఆ పాత్ర ఎవరు వేయాలని ఆలోచిస్తున్నప్పుడు.. ఒకే ఒక వ్యక్తి మదిలో వచ్చారు. నాడు రామారావుగారు వేసిన శ్రీకృష్ణదేవరాయల పాత్రలో నేడు అంతే అద్భుతంగా రాణించాలంటే బాలకృష్ణకు మాత్రమే సాధ్యమవుతుందని నేను నిర్ణయించుకున్నాను. ఆ తర్వాత ఆయన్ను సంప్రదించడం, కథ చెప్పడం.. బాలకృష్ణ గారికి స్టోరీ బాగా నచ్చి సినిమా చేద్దామని వెంటనే ఒప్పుకోవడం చకచకా జరిగిపోయాయి. కృష్ణదేవరాయలు అనుకున్న తర్వాత బాలకృష్ణ మినహా అప్పుడు ఎవరూ లేరు..ఇప్పుడూ ఎవరూ లేరు. ఆయన ఎవర్‌గ్రీన్. అలాగే ఈ సబ్జెక్టుతో సినిమా నిర్మించాలంటే, పెద్దపెద్దవాళ్ళు సందేహిస్తున్న సమయంలో ఇందులో ఏదో వుంది అన్నఫీలింగ్‌తో నిర్మించడానికి శివలెంక కృష్ణప్రసాద్ ముందుకువచ్చారు. ఈ సినిమా క్రెడిట్‌లో సింహభాగం శివలెంక కృష్ణప్రసాద్‌కి దక్కుతుంది. ఇన్నేళ్ళ తర్వాత ఈ సినిమా అత్యాధునికంగా విడుదల కావడం నాకు సంతోషం కలిగిస్తోంది'' అన్నారు.

'ఆదిత్య 369' మూవీ రీ-రిలీజ్‌కి సంబంధించిన ట్రైలర్ని దర్శకులు బాబీ, అనిల్ రావిపూడి విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ''ఈ సినిమా విడులైనప్పుడు నేను నాలుగో, ఐదో చదువుతున్నాను. గుంటూరులో చూశాను. ఈ సినిమాని రీ-రిలీజ్ చేస్తున్న కృష్ణప్రసాద్ గారికి కృతజ్ఞతలు. ఈ తరం వారికి ఈ సినిమాని చూపించాలన్న ఆలోచన రావడం చాలా గొప్ప విషయం. నేను బాలకృష్ణ గారితో రూపొందించిన 'డాకూ మహరాజ్' సినిమా కేరెక్టర్‌కి ఇన్‌స్పిరేషన్ 'ఆదిత్య 369'. రీ రిలీజ్‌లో కూడా ఈసినిమా ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం వుంది'' అన్నారు.

దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ''ఈ సినిమాని అద్దంకి శ్రీరామా థియేటర్‌లో చూశాను. అప్పుడు నాకు 9 సంవత్సరాలు. ఈ సినిమా వాల్ పోస్టర్ చూసి, బాగా ఆకర్షితుడణ్ణి అయ్యాను. సినిమా చూస్తుంటే ఇక మరో ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతి కలిగింది. ఆ క్లాసిక్ మూవీని ప్రింట్ నుంచి డిజిటల్‌కి తీసుకురావడం అద్భుతం. ఇలాంటి సినిమాలను సేవ్ చేయడం అవసరం. బాలకృష్ణగారు చెప్పినట్టు ఇది రీ-రిలీజ్ కాదు.. ప్రీ రిలీజ్.. అఖండ-2 ముందు ఇది ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఆరోజుల్లో ఈ సినిమా చూసే అదృష్టం మా జనరేషన్‌కి కలిగింది. ఈ జనరేషన్‌కి కూడా ఆ అదృష్టాన్ని పేరెంట్స్ కలిగించాలి. పెద్దలు పిల్లకు ఈ సినిమా చూపించాలి. ఈ సినిమాలో ఎన్నో గొప్ప విషయాలు వున్నాయి. ఈ వీకెంట్ పిల్లందర్నీ థియేటర్లకి తీసుకెళ్ళి పిల్లకి చూపించండి. బాలకృష్ణగారిని, సినిమాని చూసి ఈ జనరేషన్ కూడా మెస్మరైజ్ అవుతారు. ఆ రోజుల్లో ఈ సినిమా చూడటమే ఒక అదృష్టమైతే, ఇప్పుడు ఈ సినిమా కార్యక్రమంలో పాల్గొనడం కూడా మరో అదృష్టం'' అన్నారు.

నటుడు బాబూమోహన్ మాట్లాడుతూ, ''బాలకృష్ణతో వుంటే షూటింగ్ చేసినట్టు వుండదు.. ఆడుకోవడానికి వెళ్ళినట్టు వుండేది. బాలకృష్ణ రెండు పాత్రలు వర్ణనాతీతం. నా దేవుడు ఎన్టీ రామారావు గారి అంశం. ఫైట్స్ షూటింగ్ అప్పుడు చూస్తే అద్భుతం. రెండు పాత్రలో కనులు మిరుమిట్లు గొలిపాయి. ఈ సినిమా తీసిన కృష్ణప్రసాద్ ధైర్యానికి మెచ్చుకోవాలి. దర్శకుడు సింగీతం సృష్టించిన సృష్టి ఈ సినిమా. ఈ సినిమా గురించి ఎంత చెప్పినా ఇంకా చెప్పాల్సినది మిగిలే వుంటుంది. తరతరాలుగా ఈ సినిమాని కొత్త సినిమాలాగా చూస్తారు'' అన్నారు.

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ''అప్పటికి నేను చిన్నోడు-పెద్దోడు సినిమా మాత్రమే చేశారు. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారు మంచి సినిమా చేద్దువుగాని అని అంటూ వుండేవారు. కొద్దిరోజుల తర్వాతే ఆయన సింగీతం గారిని కలవమని చెప్పారు. సింగీతం గారు అద్భుతమైన కథ చెప్పారని అన్నారు. సింగీతం గారిని కలిశాను. ఆయన అరగంట సేపు కథను చెప్పారు. కొన్ని సినిమాలు చూడమన్నారు. చూశాను. నాకు థ్రిల్లింగా అనిపిస్తోంది. కానీ, కొంచెం అర్థమయ్యీ కాకుండా వుంది అన్నాను. అప్పుడు బాలసుబ్రహ్మణ్యం గారు. ఈ సినిమా తీయి. నిర్మాతగా కొన్ని దశాబ్దాలు మిగిలిపోతావు అన్నారు. నన్నునమ్ము అన్నారు. ఇది కేవలం నందమూరి బాలకృష్ణ చేస్తేనే ఈ సినిమా తీస్తాను అని సింగీతం గారు అన్నారు. దేవీవరప్రసాద్ గారి సహకారంతో బాలకృష్ణ గారిని కలిశాం. అప్పుడు బాలకృష్ణ గారు పూర్తి కమర్షియల్ సినిమాలు చేసే సమయం. బాలకృష్ణ గారిని కలిసి కథను చెప్పగానే, వెంటనే చాలా బాగుంది. నేను చేస్తున్నాను. అన్నారు. ఆ 30 సంవత్సరాల వయసులో బాలకృష్ణ గారు ఇలాంటి క్లాస్ కథను ఒప్పుకోవడం చాలా గొప్ప విషయం. ఈ సినిమా నిర్మించడం నా పూర్వజన్మ సుకృతం. ఆ సినిమా ప్రారంభించినప్పటి నుంచి అంతా పండగే. ఇండస్ట్రీ మొత్తం ఈ సినిమా గురించే చర్చ జరుగుతూ వుండేది. చాలామంది ప్రముఖులు సెట్స్.కి అందరూ వచ్చి షూటింగ్ చూసేవారు. నేను ఎన్ని సినిమాలు తీసినా 'ఆదిత్య369' సినిమా ఇచ్చిన గౌరవం ఇప్పటికీ నన్ను నడిపిస్తోంది. ఈ సినిమాని నిర్మించడం నా అదృష్టం. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు, దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, నందమూరి బాలకృష్ణ గారికి జీవితాంతం రుణపడి వుంటాను. బాలకృష్ణ గారు ఈ సినిమా కోసం బాగా కష్టించి పనిచేశారు. తపనతో పనిచేశారు. ఇన్నేళ్ళ తర్వాత 'ఆదిత్య 369'ని మళ్ళీ విడుదల చేయడం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది'' అన్నారు.

కథానాయకుడు నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ''సినిమా సినిమాకి వేరియేషన్స్ కోసం ప్రయత్నిస్తున్న సమయం అది. చలనచిత్ర పరిశ్రమలో ఒక కమర్షియల్ ట్రెండ్ సెట్ చేసింది, విశ్వానికే నటన ఎలా వుంటుందో చూపించింది నా తండ్రి, నా గురువు, నా దైవం, కారణ జన్ముడైన నందమూరి తారక రామారావు గారు. ఆయన ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేశారు. గ్లామర్ పాత్రలు చేసే సమయంలోనే 'రాజు-పేద' సినిమాలో డీ గ్లామర్ పాత్ర చేశారు. ఆయన స్ఫూర్తితో నేను భైరవద్వీపంలో చాలా డీగ్లామర్ పాత్రని చేశాను. 'ఆదిత్య 369' సినిమాలో శ్రీకృష్ణదేవరాయలు పాత్ర ధరించ డానికి నాన్నగారే ఇన్‌స్పిరేషన్. కొత్త కాన్సెప్ట్ తో సింగీతం గారు, కృష్ణప్రసాద్ గారు, బాలసుబ్రహ్మణ్యం గారు నా దగ్గరకి వచ్చినప్పుడు వెంటనే ఒప్పుకున్నాను. మంచి సినిమా అవుతుందన్న నమ్మకంతో ప్రోత్సహించాను. ఈ సినిమాలో నేను ధరించిన రెండు పాత్రల్లో చాలా వేరియేషన్ కనిపిస్తుంది. ఆయా పాత్రల ఆత్మలోకి ప్రవేశించినప్పుడే అది కనిపిస్తుంది.

సింగీతం శ్రీనివాసరావు అంతకుముందు చేసిన సినిమాలు నేను చూశాను. ఆయన దర్శకత్వంలో, ఒక కొత్త కాన్సెప్ట్.తో సినిమా చేయడం నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. ఈ సినిమాని నేను రీ-రిలీజ్ అని భావించడం లేదు. కొత్త సినిమా అన్నట్టుగానే అనుకుంటున్నాను. అందుకే ఇది ప్రీరిలీజ్ ఫంక్షనే తప్ప, రీరిలీజ్ ఫంక్షన్ అని నేను అనుకోవడం లేదు. ఇప్పటి యూత్‌కి కూడా బాగా నచ్చే సినిమా అవుతుంది. ఈ ఏప్రిల్ 4న అద్భుతం జరగబోతోంది. ప్రేక్షకుల నుంచి బ్రహ్మాండమైన ఆదరణ ఈ సినిమాకి లభించబోతోంది. ప్రేక్షకులు పిల్లాపాపలతో వచ్చిన ఈ సినిమా చూస్తారు. ఈ సినిమాని అన్ని జనరేషన్లు చూస్తూనే వుంటారు. ఈ సినిమా గురించి, ఈ సినిమా శక్తి గురించి ఇప్పుడు తెలుస్తుంది. ఈ సినిమా గురించి భారతీయ సినిమా రంగం ఇప్పుడు మాట్లాడుకుంటుంది. ఈ సినిమాది ఒకే ఒక ప్రింట్ దొరికింది. ప్రసాద్ లాబ్స్ వాళ్ళు ఎనిమిది నెలలు నిద్రాహారాలు మాని కృషి చేసి సినిమాని రీస్టోర్ చేశారు. శ్రీకృష్ణ పాండవీయం, దానవీరశూరకర్ణ కోవకు చెందిన సినిమా 'ఆదిత్య 369'. ఈ జనరేషన్ ప్రేక్షకులు, రాబోయే జనరేషన్ పిల్లలు కూడా ఈ సినిమాని చూస్తారు. శివలెంక కృష్ణప్రసాద్ గారు ఈ సినిమాని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తీశారు. నాతో ఇలాంటి సినిమా చేసిన శివలెంక కృష్ణప్రసాద్, సింగీతం గార్లకు కృతజ్ఞుణ్ణి. ఈ సినిమా వెనుక వున్న మూలస్తంభం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారికి నేను జీవితాంతం రుణపడి వుంటాను. ఇళయరాజా సంగీతం, పీసీ శ్రీరాం, వీఎస్ఆర్ స్వామి, కబీర్‌లాల్ కెమెరామన్ పనితనం, నటీనటులు, సాంకేతిక నిపుణుల ప్రతిభ ఈ సినిమాని ఉన్నత స్థానంలో నిలబెట్టింది. ఈ సినిమా సీక్వెల్ కూడా త్వరలో మొదలవబోతోంది. అందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు'' అన్నారు.




## #Mega157 పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి మరోసారి ఎంటర్టైన్మెంట్ ని రీడిఫైన్ చేయడానికి స్టేజ్ సెట్ అయ్యింది. ఇండియన్ సినిమాలో లెజెండరీ లెగసీకి పేరుగాంచిన చిరంజీవి, యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్టైనర్ల నుంచి ఎమోషనల్ డ్రామాల వరకు దాదాపు ప్రతి జానర్ లో అద్భుతమైన విజయాలు సాధించారు. దశాబ్దాల కెరీర్ లో ఎన్నో హిట్స్, లెక్కలేనన్ని అవార్డులు, తరాలను దాటిన అభిమానులని సొంతం చేసుకున్నారు. ఇప్పుడు, మెగాస్టార్ అంచనాలను మరింత పెంచే ఎక్సయిటింగ్ ప్రాజెక్టుల కోసం సిద్ధమవుతున్నారు. సోషియో-ఫాంటసీ విశ్వంభర విడుదలకు రెడీ అవుతుండగా, మెగాస్టార్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడితో కలిసి ఒక ఎక్సయిటింగ్ న్యూ ఎంటర్టైనర్ కోసం చేతులు కలిపారు. 8 చిత్రాలకు 8 బ్లాక్ బస్టర్లతో అద్భుతమైన విజయ పరంపరను కొనసాగించిన అనిల్ రావిపూడి..లేటెస్ట్ రిలీజ్ సంక్రాంతికి వస్తున్నాం భారీ విజయాన్ని సాధించడమే కాకుండా, రికార్డులను బద్దలు కొట్టి, 300 కోట్ల గ్రాస్‌ను దాటింది. మోస్ట్ ఎవైటెడ్ #Mega157ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మితా కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. #Mega157 ప్రాజెక్ట్‌ను ఈరోజు ఉగాది పండుగ సందర్భంగా అధికారికంగా పూజా కార్యక్రమంతో లాంచ్ చేశారు. ఇది చిత్రానికి గొప్ప ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ వేడుకకు విక్టరీ వెంకటేష్ క్లాప్ ఇచ్చారు, అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. స్టార్ నిర్మాతలు దిల్ రాజు & శిరీష్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగ వంశీ, యువి క్రియేషన్స్ విక్రమ్, దర్శకుడు వశిష్ట, శ్రీకాంత్ ఓదెల, బాబీ, శివ నిర్వాణ, వంశీ పైడిపల్లి, మైత్రి నవీన్ & రవి, శిరీష్, అశ్విని దత్, రామ్ ఆచంట, శరత్ మరార్, విజయేంద్ర ప్రసాద్, కెఎస్ రామారావు, కెఎల్ నారాయణ, సురేష్ బాబు, వెంకట సతీష్ కిలారు, జెమిని కిరణ్, చుక్కపల్లి అవినాష్, జెమిని కిరణ్, నిమకాయల ప్రసాద్ వంటి చిత్ర పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. హిలేరియస్ కామెడీ, ఫ్యామిలీ బేస్డ్ బ్లాక్‌బస్టర్‌లను రూపొందించే అనిల్ రావిపూడి, హ్యూమర్ అండ్ హై ఎనర్జీతో కూడిన యాక్షన్ కంప్లీట్ ఎంటర్ టైనర్ ని అందించడానికి సిద్ధమైయ్యారు. చిరంజీవిని ఫ్రెష్ అండ్ డైనమిక్ అవతార్‌లో ప్రెజెంట్ చేసే అద్భుతమైన స్క్రీన్‌ప్లేని స్వయంగా రాశారు అనిల్ రావిపూడి. నవ్వులు, భావోద్వేగాలను బ్లెండ్ చేసి మెమరబుల్ ఎంటర్ టైనర్ ని అందించబోతున్నారు. ఇందులో శంకర్ వరప్రసాద్ అనేది మెగాస్టార్ చిరంజీవి పాత్ర పేరు. ఈ ప్రాజెక్ట్ కోసం సంక్రాంతికి వస్తున్నాం విజయం వెనుక ఉన్న ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ రైటర్స్. ఎస్ కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఎ ఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది.

## వి వి వినాయక్ క్లాప్ తో ఘనంగా ప్రారంభమైన ఎం ఎస్ ఆర్ క్రియేషన్స్ చిత్రం

ప్రముఖ దర్శకుడు మల్లిడి వశిష్ట సోదరుడు మల్లిడి కృష్ణ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఎంఎస్‌ఆర్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్. 1గా కుశాల్ రాజును హీరోగా పరిచయం చేస్తూ స్కైఫై డ్రామాను తెరకెక్కించబోతున్నారు.

డా. లతా రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్టార్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, మల్లిడి వశిష్ట, ఎస్వీ కృష్ణారెడ్డితో పాటు నిర్మాతలు అచ్చిరెడ్డి, బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి స్క్రిప్ట్‌ను అందజేయగా, వీవీ వినాయక్ ఫస్ట్ షాట్‌కు క్లాప్ కొట్టారు. మల్లిడి వశిష్ట ఫస్ట్ షాట్ డైరెక్టర్ చేశారు. ఎన్నో హిట్ చిత్రాలకు సంగీతం అందించిన శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

పూజా కార్యక్రమంలో ... దర్శకుడు మల్లిడి కృష్ణ మాట్లాడుతూ..''2012లో నా జర్నీ మొదలైంది. ఎన్నోమలుపులు తిరిగి మీ ముందుకు డైరెక్టర్‌గా వచ్చాను. లత గారికి నేను ఫస్ట్ థ్యాంక్స్ చెప్పాలి. అలాంటి మంచి నిర్మాత దొరకాలంటే అదృష్టం ఉండాలి. ఇదొక స్కైఫై డ్రామా మూవీ. ఓటీటీల యుగంలో ఇలాంటి కథను ఎంచుకోవాలంటే ధైర్యం ఉండాలి. రాబోయే ఈవెంట్స్‌లో మరిన్ని వివరాలు వెల్లడిస్తా.'' అని చెప్పారు.

సీనియర్ నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ..''పెళ్లి సినిమా తర్వాత నేను చేసిన కొన్ని సినిమాలకు ఇలాంటి భారీ ఓపెనింగ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో గ్రాండ్ ఓపెనింగ్ జరగడం సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసమే నా హెయిర్ స్టైల్ మార్చాను. ఇందులో నాది పాజిటివ్ క్యారెక్టర్. డైరెక్టర్ వచ్చి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. యానిమల్ మూవీ తర్వాత నా సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అయింది. ప్రస్తుతం నేను 19 సినిమాలు చేస్తున్నా. అందులో ఇది ఒక బెస్ట్ ప్రాజెక్ట్ అని చెప్పొచ్చు. డైరెక్టర్ కృష్ణ వెరీ టాలెంటెడ్ పర్సన్. మొన్న జరిగిన ఫొటో షూట్‌తో నాకు ఆ విషయం అర్థమైంది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది.'' అని చెప్పారు.



హీరో కుశాల్ రాజు మాట్లాడుతూ..''నా దర్శకుడు కృష్ణకు నేను థ్యాంక్స్ చెప్పాలి. నన్ను హీరోగా పరిచయం చేయడం కోసం మా అమ్మ లతగారు చాలా కేర్ తీసుకున్నారు. వీవీ వినాయక్ గారికి, బెల్లంకొండ శ్రీనివాస్ గారికి, మా టీమ్ మొత్తానికి బిగ్ థ్యాంక్స్.'' అని అన్నారు.

నిర్మాత డాక్టర్ లతారాజు మాట్లాడుతూ..''నిర్మాతగా నాకు ఎలాంటి ఎక్స్‌పీరియన్స్ లేదు. మా అబ్బాయి కోరిక మేరకు నేను నిర్మాత అవ్వాల్సి వచ్చింది. డైరెక్టర్ నాకు స్టోరీ చెప్పినప్పుడు చాలా కొత్తగా అనిపించింది. పృథ్వీ గారి క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది. కామెడీ, లవ్ అన్నీ సమపాళ్లలో ఉంటాయి. ప్రేక్షకులు సినిమాలో లీనమయ్యేలా ఉంటుంది. బాబీ ఈ సినిమాకు మెయిన్ పిల్లర్‌లా నిలబడ్డాడు. పృథ్వీగారు మా బాబును ఎంతగానో గైడ్ చేస్తున్నారు. మా టీమ్ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. కార్యక్రమానికి వచ్చిన గెస్టులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు'' అని చెప్పారు.

ఫైట్ మాస్టర్ జీవన్ మాట్లాడుతూ.. ''ఈ స్టోరీ ఎంత బాగుంటుందనే విషయం మాటల్లో చెప్పలేము. విన్నప్పుడు నేనే షాక్ అయ్యా.. అంత బాగుంటుంది. హీరోగారు స్టోరీలోకి బాగా ఇన్వాల్వ్ అయిపోయి బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ చేసుకుని ఎంతో కష్టపడుతున్నారు. ఆర్టిస్టులందరూ మాకు సపోర్ట్ చేస్తున్నారు. సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్'' అని చెప్పారు.

## బ్లాక్ శ్యారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్



అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## ఫస్ట్‌లుక్‌తోనే సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న హారర్ థ్రిల్లర్ 'అమరావతికి ఆహ్వానం'

ప్రస్తుత కాలంలో హారర్ థ్రిల్లర్ సినిమాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఈ మధ్యే బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ సాధించిన



ముంజ్య, స్త్రీ 2 సినిమాలే దానికి ఉదాహరణ...అలాంటి ఒక ఉత్కంఠభరితమైన కథ, కథనాలతో సీట్ ఎడ్జ్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న చిత్రం అమరావతికి ఆహ్వానం '. 'అక్కడొకడుంటాడు ఫేమ్ శివ కంఠంనేని, ఎస్తర్, ధన్యబాలకృష్ణ, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ మూవీకి టాలెంటెడ్ రైటర్, డెరెక్టర్ జీవికె దర్శకత్వం వహిస్తున్నారు. ఉగాది సందర్భంగా ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్‌తోనే టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిన ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని గమనిస్తే..లీడ్ యాక్టర్స్ అందరూ బ్లాక్ డ్రెస్ వేసుకుని సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఫేస్ లు పూర్తిగా రివీల్ కానప్పటికీ అందరి కళ్లలో ఒకేరకమైన ఇంటెన్సిటీ ఉంది.

ఒక మంచి హారర్ థ్రిల్లర్ కి కావాల్సిన మూడ్ పూర్తిగా క్యారీ అయింది. క్రియేటివ్‌గా ఉన్న ఫస్ట్ పోస్టర్ తోనే సినిమా ఎలా ఉండబోతుంది అనే హింట్ ఇచ్చారు మేకర్స్. ప్రస్తుతం ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో భారీ స్పందన లభిస్తోంది. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జే ప్రభాకర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్. పద్మనాభన్ బరద్వాజ్ సంగీత దర్శకత్వం వహిస్తుండగా సాయిబాబు తలారి ఎడిటింగ్ భాద్యతలు చేపట్టారు. యాక్షన్ ఎపిసోడ్స్ అంజీ మాస్టర్ కంపోజ్ చేశారు. త్వరలో ఈ మూవీ నుండి మరిన్ని సర్‌ప్రైజింగ్ అప్‌డేట్స్‌ను ప్లాన్ చేస్తోంది చిత్ర యూనిట్.



## మెగా తుపానుకి సిద్ధం కండి: శ్రీరామనవమి సందర్భంగా ఏప్రిల్ 6న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ భారీ చిత్రం 'పెద్ది' ఫస్ట్ షాట్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా రూపొందుతోన్న భారీ బడ్జెట్ మూవీ 'పెద్ది'. ఉప్పెన చిత్రంతో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకున్న దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

అనౌన్స్‌మెంట్ రోజు నుంచే అందరిలో ఆసక్తిని పెంచుతోన్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న విడుదల చేశారు. దీంతో అందరిలో అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో రామ్ చరణ్ రా, రగ్డ్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రామ్ చరణ్ మాస్ అవతార్‌ని చూసి అందరూ అభినందించారు. ఈ పోస్టర్స్ సోషల్ మీడియాలో సంచలనాన్ని సృష్టించాయి. ఇప్పుడు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని, అంచనాలను మరో మెట్టుకు తీసుకెళ్లేలా పెద్ది సినిమా నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయబోతున్నారు మేకర్స్. 'ఫస్ట్ షాట్' పేరుతో 'పెద్ది' చిత్రం నుంచి శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను విడుదలవుతుంది. ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో క్రీడా మైదానంలోకి డైనమిక్‌గా దూకుతోన్న రామ్ చరణ్‌ను చూడొచ్చు. ఈ పోస్టర్‌తో గ్లింప్స్ ఎలా ఉండబోతుందోనని అందరిలో ఆసక్తి మరింత పెరిగింది.

ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో 'పెద్ది' వంటి భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీని ఎవరూ ఊహించని రీతిలో అన్‌కాంప్రమైజ్డ్‌గా వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సినిమాను చూసే ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా సినిమాను రూపొందిస్తున్నారు మేకర్స్. 'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. కన్నడ సూపర్‌స్టార్ కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్, వెర్సటైల్ యాక్టర్ జగపతిబాబు, బాలీవుడ్ విలక్షణ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటిస్తున్నారు. అలాగే ఈ చిత్రానికి అకాడమీ అవార్డు గ్రహీత స్వరకర్త ఎఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. అద్భుతమైన విజువల్స్‌ను ఆర్. రత్నవేలు ఐఎస్‌సి అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ పేర్కొన్నారు. అప్పటి వరకు ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా పెద్ది చిత్రం నుంచి విడుదల కానున్న ఫస్ట్ షాట్ కోసం ఆసక్తిగా ఎదురు చూడండి

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756